



జిల్లా కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తనిఖీ నిర్వహిస్తున్న డీఎంఅండ్‌హెచ్‌వో కళావతిబాయి



గోదావరి వద్ద దేవాదుల ప్రాజెక్టు ఇన్‌టెక్‌వెల్ (ఫైల్)

ఎత్తిపోతలు ఎలా?!

దేవాదుల ప్రాజెక్టును వేధిస్తున్న నిధుల కొరత

- ఈ ఏడాది ఖరీఫ్‌కు ఓరుగల్లు రైతాంగానికి దేవాదుల నీళ్లు కష్టమే..
- ఏటా 60 టీఎంసీల నీటిని 6.21లక్షల ఎకరాలకు అందేలా ప్రణాళిక
- ఇప్పటివరకు అత్యధికంగా 16.41 టీఎంసీల నీరే లిఫ్ట్
- 20 ఏళ్లలో రూ.13,911.88కోట్లు ఖర్చు చేసినా అందని గోదావరి జలాలు
- పాలెం వాగు ప్రాజెక్టు, ఎస్సారెస్పీ-2, మోడీకుంట ప్రాజెక్టుల పరిస్థితీ ఇంతే..
- వానలు అంతంతే.. ప్రాజెక్టుల నీళ్లపైనే రైతుల ఆశలు

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, వరంగల్)

దేవాదుల ప్రాజెక్టును నిధులు కొరత వేధిస్తోంది. 20ఏళ్లుగా దేవాదుల ప్రాజెక్టు పనులు పూర్తి కావటం లేదు. ఏటా 60టీఎంసీల నీటిని ఎత్తిపోసి 6.21లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో చేపట్టిన దేవాదుల ప్రాజెక్టు పనులు అసంపూర్తిగానే మిగిలిపోతున్నాయి. ఇప్పటివరకు ఏ ఏడాది కూడా కనీసం 16.41టీఎంసీలకు పైగా నీటిని ఎత్తిపోయలేదు. పైగా ప్రాజెక్టు కోసం ఇప్పటికే రూ.13,911.88కోట్లు ఖర్చు చేయగా, ఇంకా రూ.3,588కోట్లు అవసరంగా ఇంజనీర్లు గుర్తించారు. అయితే మూడో దశ నుంచి నీటిని లిఫ్టు చేసేందుకు రూ.650కోట్ల చాలని ప్రభుత్వం సూచన ప్రాయంగా అంచనా వేసింది. కానీ బడ్జెట్‌లో దేవాదులకు నిధులు కేటాయించకపోవటంతో ఈ ఏడాది ఖరీఫ్‌కు కూడా గోదావరి జలాల ఎత్తిపోతలు లేనట్టేనా..? అనే ఆందోళన రైతుల్లో వ్యక్తం అవుతోంది.

60టీఎంసీలు.. 6.25లక్షల ఎకరాలకు నీళ్లు

ఉమ్మడి వరంగల్‌కు వరప్రయదాయనిగా చెప్పుకునే దేవాదుల ప్రాజెక్టు (జె.చొక్కారావు ఎత్తిపోతల పథకం)కు టీడీపీ హయాంలో అప్పటి ఏటూరునాగారం మండలం దేవాదుల, గంగారం గ్రామాల వద్ద 2003 జూన్ 16న అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శంకుస్థాన చేశారు. ఈపీసీ పద్ధతిలో టెండర్ల ప్రక్రియ పూర్తి చేశారు. అయితే 2005లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత మొదటి, రెండో దశల పనులకు శ్రీకారం చుట్టారు. దేవాదుల ప్రాజెక్టు నుంచి ఏటా 38.182 టీఎంసీల నీటిని ఎత్తిపోసేందుకు ప్రణాళిక రూపొందించింది. ఇందులో వరంగల్ మహా నగరంతోపాటు ఇతర ప్రాంతాలకు 2.842టీఎంసీల నీటిని తాగునీటి అవసరాలకు కేటాయించారు. మిగిలిన 35.34టీఎంసీలనే 4.75లక్షల ఎకరాల సాగుకు వినియోగించాలని నిర్ణయించారు. అయితే తెలంగాణ ఏర్పడిన తరువాత దేవాదులు ప్రాజెక్టును ప్రభుత్వం పునఃసమీక్షించింది. తుపాకులగూడెం వద్ద రూ.2,121కోట్ల వ్యయంతో సమ్మక్క బ్యారేజీని నిర్మించారు. ఈ బ్యారేజీలో నిల్వ ఉన్న నీటితో 60టీఎంసీలను ఎత్తిపోసేలా డిజైన్ చేశారు. ఏడాదిపాటు గోదావరి జలాలు అందుబాటులో ఉన్న సమయంలో దేవాదుల నుంచి ఎత్తి 6.21లక్షల ఎకరాలకు సాగునీరు, ఎస్సారెస్పీ ద్వారా మరో 7.50లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరించే విధంగా గత ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అయితే మూడు దశల్లో చేపట్టిన పైపులైన్లు, గ్రావిటీ కెనాళ్లు, రిజర్వాయర్లు, లిఫ్టుల పనులు దాదాపు పూర్తి అయినప్పటికీ పూర్తిస్థాయిలో నీటిని ఎత్తిపోయలేని స్థితి నెలకొంది. మొదటి దశ, రెండో దశ పనులు పూర్తి కాగా, మూడోదశ పనుల్లోనే జాప్యం జరిగింది.

అతిపెద్ద సొరంగాన్ని ములుగు జిల్లా జాకారం నుంచి హనుమకొండ జిల్లా దేవన్నపేట వరకు 49.6కిలోమీటర్లు నిర్మించారు. సొరంగం నుంచి గోదావరి జలాలను తరలించే పనులు పూర్తి చేశారు. దేవన్నపేట రిజర్వాయర్ వద్ద నిర్మించిన అతిపెద్ద సర్జ్‌పూల్‌ను 25మీటర్ల డయాతో 135మీటర్ల లోతున్న వెల్ టైప్‌లో నిర్మించగా, 141 మీటర్ల లోతులో పంపుహౌస్ ఏర్పాటు చేశారు.




దేవాదుల లిఫ్ట్ ద్వారా ధర్మసాగర్ చెరువులోకి పంపింగ్ అవుతున్న గోదావరి జలాలు

నీళ్లున్నా.. ఎత్తి పోసుడేట్లా..?

20 ఏళ్ల కాలంలో దేవాదుల ప్రాజెక్టు నుంచి ఆశించిన స్థాయిలో నీటి ఎత్తిపోతలు లేవు. తొలుత 2009-10లో దేవాదుల నుంచి 0.976 టీఎంసీల నీటినే లిఫ్టు చేయగా, 2010-11లో 1.053 టీఎంసీలు ఎత్తిపోశారు. 2013-14 వరకు కూడా మూడు టీఎంసీల నీటిని ఎప్పుడు ఎత్తిపోసిన సందర్భాలు లేవు. తెలంగాణ ఏర్పడిన తరువాత ప్రభుత్వం పెద్దగా నిధులు కేటాయింపులు చేయకపోవటంతో దేవాదుల ఎత్తిపోతలు నత్తనడకనే సాగాయి. 2014-15లో ఖరీఫ్, యాసంగిలో కలిపి 4.981 టీఎంసీలను లిఫ్టు చేయగా, 2015-16లో 5.6టీఎంసీలు, 2016-17లో 5.53టీఎంసీలే ఎత్తిపోశారు. ఈ పదేళ్ల కాలంలో అత్యధికంగా 2018-19లో మాత్రమే 16.4టీఎంసీలను లిఫ్టు చేయగా, 2023-24లో 14.466టీఎంసీలు, 2019-20లో 13.36టీఎంసీల నీటిని ఎత్తిపోశారు. తెలంగాణ ఏర్పడిన తరువాత కూడా ఏ ఏడాది కూడా 20టీఎంసీల నీటిని ఎత్తిపోయలేదు. ప్రస్తుతం మూడో దశ పనులు పూర్తి అయ్యాయి. ఈ దశ నుంచి 50టీఎంసీల నీటిని ఎత్తి పోసుకునేందుకు అవకాశం ఉంది. గోదావరిలో కూడా నీళ్ల పుష్కలంగా ఉన్నాయి. దేవాదుల నుంచి మూడో దశలో దేవన్నపేట రిజర్వాయర్‌కు నీళ్ల చేరిన తరువాత వాటిని జనగామ జిల్లాలోని స్టేషన్‌ఘనపూర్, జనగామ, పాలకుర్తితోపాటు వర్ధన్నపేట, పరకాల, హుజూరాబాద్ నియోజకవర్గాల్లో సుమారు 2లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుంది. అయితే నిధుల కొరతతో డిస్ట్రిబ్యూటరీ పనులు, దేవాదుల నీటి కోసం తవ్విన కాలువల లైనింగ్ దెబ్బతిన్న పనులు పూర్తి కావటం లేదు. వీటితోపాటు పాలకుర్తి, నష్కల్, చెన్నూరు తదితర రిజర్వాయర్లు ఇంకా పూర్తిస్థాయిలో పనులు కాలేదు. అలాగే నర్మెటట మండలం గండిరామారం (మల్లన్న గండి) జలాశయం నుంచి తరిగొప్పుల మండలం బొత్తలపర్రె గ్రామం వరకు ఒక లిఫ్టు, గుండ్లసాగర్ నుంచి వేలేరు చెరువుకు రెండో లిఫ్టు, నష్కల్

2014 నుంచి దేవాదుల నుంచి ఎత్తిపోతలు (టీఎంసీలు) ఇలా..

సంవత్సరం	ఖరీఫ్	యాసంగి	మొత్తం
2014-15	00	4.981	4.981
2015-16	2.4	5.6	8.00
2016-17	2.38	5.53	7.91
2017-18	2.457	4.563	7.02
2018-19	5.578	10.831	16.41
2019-20	4.008	9.352	13.36
2020-21	4.457	5.447	9.904
2021-22	00	9.138	9.138
2022-23	00	9.406	9.406
2023-24	4.778	9.688	14.466
2024-25	00	00	000



గోదావరి వద్ద దేవాదుల ప్రాజెక్టు ఇన్‌టేక్ వెల్

మిగతా 7వ పేజీలో..

నేటి నుంచి 7వరకు తల్లిపాల వారోత్సవాలు

- డీఎంఅండ్‌హెచ్‌వో కళావతిబాయి

నెహ్రూసెంటర్, జూలై 31 : జిల్లాలో గురువారం నుంచి ఈనెల 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు డీఎంఅండ్‌హెచ్‌వో బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాన్పు జరిగిన మొదటి కొద్దిరోజులు తల్లిపాలు చిక్కగా, పసుపు రంగులో ఉంటాయని, దీనిని ముర్రుపాలు అంటారని చెప్పారు. ముర్రుపాలు పట్టించడం ద్వారా పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. తల్లిపాలు బిడ్డకు అత్యంత సహజమైన, సురక్షితమైన ఆహారమని తెలిపారు. సీసాపాలు తాగే పిల్లలకన్నా తల్లిపాలు తాగే పిల్లలు ఆరోగ్యంగా, తెలివిగా ఉంటారని పేర్కొన్నారు. తల్లిపాల ప్రత్యేకతపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలన్నారు.

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం..

పరిసరాల పరిశుభ్రతతోనే సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ప్రజలు ఆరోగ్యంగా ఉండవచ్చునని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి బి.కళావతిబాయి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంతోపాటు వివిధ ఆరోగ్య కేంద్రాలు, పీహెచ్‌సీలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. ఆయా ఆస్పత్రిలోని రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కీటక జనిత వ్యాధులైన మలేరియా, డెంగీ, చికెన్‌గున్యా, ఫైలేరియా వ్యాధులు ప్రబలకుండా ప్రతిశుక్రవారం ఫ్రైడే..డ్రైడే కార్యక్రమాన్ని చేపట్టి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఐసీడీపీ హెచ్ఎన్‌వో మంగమ్మ, ఆర్‌బీఎస్‌కే టీం వైద్యాధికారులు డాక్టర్ సాయిలక్ష్మి, ఫార్మసిస్టు, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన సేవలు అందించాలి..

● గార్ల : ప్రభుత్వ ఆస్పత్రి వచ్చే రోగులకు సిబ్బంది మెరుగైన సేవలు అందించినప్పుడే ప్రజలకు మనపై నమ్మకం వస్తుందని డీఎంహెచ్‌వో కళావతిబాయి అన్నారు. ముల్కనూరు పీహెచ్‌సీ ఆస్పత్రిని ఆమె తనిఖీ చేశారు. ఆస్పత్రి వచ్చే రోగులు ఓపీ శాతం రికార్డులతో పాటు పలువార్డుల్లో చికిత్స పొందుతున్న రోగులకు అందుతున్న వైద్యసేవలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షకాలంలో గ్రామాల్లో పారిశుధ్యం లోపించి మలేరియా, డెంగీ, వివిధరకాల అంటువ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని వీటిని అరికట్టేవిధంగా ఫీల్డ్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. సిబ్బంది, ఇస్మాయిల్, విజయలక్ష్మి, వెంకటేశ్వరరావు, వినోద, శోభ, రత్నాకర్ పాల్గొన్నారు.

'వార్డుల్లో సమస్యలను పరిష్కరించాలి'

మహబూబాబాద్ టౌన్, జూలై 31 : మునిసిపాలిటీ వార్డుల్లో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని బీజేపీ రాష్ట్రకౌన్సిల్ సభ్యుడు బోయినపల్లి లక్ష్మణ్‌రావు, పట్టణ ఉపాధ్యక్షుడు చుక్కల నరేష్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మహబూబాబాద్ మునిసిపల్ కార్యాలయంలో బుధవారం కమిషనర్ నోముల రవీందర్‌కు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూమునిసిపల్ 27, 28 వార్డుల్లోని సైడ్ కాల్వల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించకపోవడంతో దుర్వాసన వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతే కాకుండా దోమల వ్యాప్తితో ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడుతున్నారని చెప్పారు. ఇక రెండువార్డుల పరిధిలో ఉన్న బెస్తబజారు రోడ్డు ధ్వంసమైనప్పటికి రెండు వార్డుల కౌన్సిలర్లు పట్టించుకోవడంలేదనిపేర్కొన్నారు. వర్షకాలంలో దోమలు వ్యాపించకుండా సైడ్ కాల్వల్లో దోమల మందును పిచికారి చేయించాలని కోరారు. బెస్తబజారుకు తక్షణమే రోడ్డును మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.



మునిసిపల్ కమిషనర్ రవీందర్‌కు వినతిపత్రాన్ని అందిస్తున్న బీజేపీ నేతలు

పబ్లిక్ ప్రాసిక్యూటర్, కోర్టు డ్యూటీ ఆఫీసర్‌ను అభినందించిన ఎస్పీ



మహబూబాబాద్‌లో పీపీ చిలకమారి వెంకటేశర్లు, కోర్టు డ్యూటీ ఆఫీసర్ నవీన్‌కుమార్, ఎస్సై పవన్‌కుమార్‌ను అభినందిస్తున్న ఎస్పీ సుధీర్‌రామ్‌నాథ్ కేకన్

మహబూబాబాద్, జూలై 31 (ఆంధ్రజ్యోతి) : జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లాకోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ (పీపీ) చిలకమారి వెంకటేశ్వర్లు, డోర్నకల్ కోర్టు డ్యూటీ ఆఫీసర్ (సీడీవో) నవీన్‌కుమార్, కోర్టులైజనింగ్ ఆఫీసర్, ఎస్సై పవన్‌కుమార్‌ను బుధవారం ఎస్పీ సుధీర్‌రామ్‌నాథ్‌కేకన్ అభినందించారు. గంజాయి కేసులో పట్టుబడ్డ నిందితులకు మహబూబాబాద్ జిల్లా కోర్టులో తమ వాదనతో 20 సంవత్సరాల కఠిన కారాగారశిక్ష, ఒక్కొక్కరికి రూ. 2 లక్షల జరిమానా పడేందుకు కృషి చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ (పీపీ) చిలకమారి వెంకటేశ్వర్లు, కోర్టుకు కావాల్సిన సాక్షాధారాలను ప్రవేశపెట్టడంలో ప్రతిభ కనపర్చిన డోర్నకల్ కోర్టు డ్యూటీ ఆఫీసర్ నవీన్‌కుమార్, కోర్టులైజనింగ్ ఆఫీసర్, ఎస్సై పవన్‌కుమార్‌ను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మానుకోట డీఎస్పీ తిరుపతిరావు, సీఐ ఉపేందర్ పాల్గొన్నారు.

ఎస్పీని కలిసిన ఎస్సైలు..

ఖమ్మం కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ ఏఎస్సైగా విధులు నిర్వహిస్తున్న లింగయ్య, టాస్క్‌ఫోర్స్‌లో ఏఎస్సైగా విధులు నిర్వహించిన ఆర్.వెంకటరమణ ఎస్సైగా పదోన్నతి పొంది మహబూబాబాద్ జిల్లాకు వచ్చారు. ఎస్సైగా పదోన్నతి పొందిన లింగయ్య, వెంకటరమణ మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ సుధీర్‌రామ్‌నాథ్‌కేకన్‌ను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు.

బోధకాలు నివారణకు కృషి చేయాలి

- జిల్లాలో విస్తృతంగా ప్రచారం చేయాలి
- ఈనెల 10 నుంచి ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ
- కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్



మహబూబాబాద్ సమావేశంలో మాట్లాడుతున్న అద్వైత్‌కుమార్‌సింగ్

మహబూబాబాద్, జూలై 31 (ఆంధ్రజ్యోతి) : బోధకాలు నివారణ కోసం వైద్యులు, సిబ్బందితో పాటు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ సూచించారు. కలెక్టర్ కార్యాలయంలో బుధవారం వైద్యశాఖ ఆధ్వర్యంలో బోధకాలు నివారణకు యాక్షన్ ప్లాన్‌పై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 10 నుంచి 25 వరకు జిల్లాలో నిర్వహించనున్న ఎండీఏ (మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్) బోధకాలు వ్యాధి నివారణకు రెండేళ్లవయసు దాటిన వారంతా డీఈసీ, ఆల్బెండజోల్ మాత్రలు తీసుకోవాలన్నారు. ఈ విషయంపై గ్రామాలు, పట్టణాల్లో విస్తృతంగా ప్రజలకు అవగాహన కల్పించాలని అందుకు అధికారులు చర్యలు తీసు కోవాలన్నారు. గ్రామాల్లో ఆశా, ఏఎన్ఎం, అంగన్‌వాడీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు బృందాలుగా ఏర్పడి పలు సేవాసంఘాలను కలుపుకుని అవగాహన కల్పించాలన్నారు. వైద్య, మునిసిపల్ సిబ్బందితో పాటు ప్రజా ప్రతినిధుల సహకారంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. జిల్లాలోని పాఠశాలలు, హాస్టళ్లలోని విద్యార్థులకు మాత్రల పంపిణీ జరిగేలా అధికారులు చూడాలన్నారు. ఇందులో భాగంగా ఈనెల 10 నుంచి 12వ తేదీ వరకు బూత్ లెవల్‌లో మాత్రలు పంపిణీ ఉంటుందని, 13 నుంచి 22 వరకు ఇంటింటికి మాత్రలు పంపిణీ ఉంటుందని, మిగిలిన వారికి 23 నుంచి 25 వరకు మాత్రలు వేస్తారని చెప్పారు. ఈ సమా వేశంలో అదనపు కలెక్టర్ లెనిన్‌వత్సల్ టొప్పో, అధికారులు నర్మద, డాక్టర్ కళావతిబాయి, వరలక్ష్మి, అభిమన్యుడు, డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ బి.వెంకట్రాములు, డీఈవో రామారావు పాల్గొన్నారు.

వైద్యసిబ్బంది అందుబాటులో ఉండాలి..

గార్ల : గ్రామాల్లో సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్న నేపథ్యంలో వైద్యసిబ్బంది రోగులకు అందుబాటు ఉంటూ సేవలను అందించాలని కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ ఆదేశించారు. ముల్కనూరు ఆస్పత్రి, మండల కేంద్రంలోని సీహెచ్‌సీ ఆస్పత్రితోపాటు గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల, పలు అంగన్‌వాడీ సెంటర్లను కలెక్టర్ తనిఖీ చేశారు. అనంతరం పాకాల ఏటీలో నీటి ఉధృతి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు తమ విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. గార్ల ప్రభుత్వ వైద్య సిబ్బంది రోగులకు అందుబాటులో ఉండడంలేదని పలు ఫిర్యాదులు అందుతున్నాయని, దీనిపై విచారణ జరిపి సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ అన్నారు.

నూరుశాతం ఫలితాలు రావాలి..

ప్రభుత్వ వసతి గృహాల్లో చదువుకొనే విద్యార్థులు రాబోయో వార్షిక పరీక్షల్లోనూటికి నూరుశాతం ఫలితాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు అద్వైత్‌కుమార్‌సింగ్ సూచించారు. వసతి గృహంలో విద్యార్థులకు మేరుగైన వసతులు కల్పించే విధంగా చర్యలు తీసుకొవాలన్నారు. సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని, వీటినుంచి పిల్లలను రక్షించాలన్నారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ కె.రవీందర్, ఎంపీవో రజిని, అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులు సామర్థ్యాలను సాధించే విధంగా బోధన చేయాలి

- జిల్లా విద్యాశాఖాధికారి రామారావు

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, జూలై 31 : విద్యార్థులు కనీస సామర్థ్యాలు సాధించే విధంగా బోధన చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి రామారావు అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే (నాస్) శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ శిక్షణ తరగతులకు ముఖ్యఅతిథిగా హాజరైన డీఈవో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్నవిద్యార్థులు బడుగు, బలహీనవర్గాలకు చెందిన పిల్లలు ఉన్నారని తరగతుల వారీగా సామర్థ్యాలు సాధించేలా బోధన చేయాలన్నారు. పదో తరగతి ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించటంతో పాటు 10జీపీఏ సాధించే విధంగా సన్నద్ధం చేయాలన్నారు. నవంబరులో నిర్వహించనున్న నాస్ పరీక్షకు ముందు ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో మాదిరి పరీక్షలు ఉంటాయని తెలిపారు. రాష్ట్ర రిసోర్స్ పర్సన్‌లు రామ్మోహన్, సత్యనారాయణ నాస్‌పై శిక్షణ ఇచ్చారు.



మానుకోటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నాస్ శిక్షణలో మాట్లాడుతున్న డీఈవో రామారావు

మూడుకొట్ల జంక్షన్ అభివృద్ధిపై నిర్లక్ష్యమెందుకు?

సీపీఐ మునిసిపల్ ఫ్లోర్‌లీడర్ బి.అజయ్‌సారథిరెడ్డి

మహబూబాబాద్ టౌన్, జూలై31 : పట్టణంలోని మూడుకొట్ల జంక్షన్ అభివృద్ధి పనులపై నిర్లక్ష్యమెందుకని సీపీఐ మునిసిపల్ ఫ్లోర్‌లీడర్ బి.అజయ్‌సారథిరెడ్డి ప్రశ్నించారు. జంక్షన్ ప్రగతి పనుల జాప్యంపై బుధవారం మూడుకొట్ల సెంటర్‌లో సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తబజారులోని మూడుకొట్ల జంక్షన్ పనులు ప్రారంభమై ఐదు సంవత్సరాలు దాటినా ఇంకా పూర్తికాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికులు, ఇంటి యజమానులు ఎలాంటి నష్టపరిహారం ఆశించకుండా సంపూర్ణ సహకారం అందించడం, తెలంగాణ సాయుధ పోరాట యోధులు తీగల సత్యనారాయణ స్మారక స్థూపం స్వచ్ఛందంగా తొలగించినప్పటికి పనులు మాత్రం ముందుకు సాగడం లేదన్నారు. మూడుకొట్ల జంక్షన్ వద్ద డ్రైనేజీ పనులు పూర్తి చేయకుండా జాప్యం అవుతుందన్నారు. అక్కడ లైటింగ్ లేక జంక్షన్ అంతా చీకటిమయంగా మారుతుందన్నారు. ప్రజలు రద్దీగా ఉన్న ఈ ప్రాంతంపై నిర్లక్ష్యం తగదన్నారు. మూడుకొట్ల జంక్షన్ అభివృద్ధి పనులు పూర్తి చేయకపోతే దశల వారీగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి పెరుగుకుమార్, రేషపల్లి నవీన్, మామిండ్ల సాంబలక్ష్మి, శ్రావణ్, అశోక్, రవీందర్, ఎమ్డీ.మహేమూద్, యాకమ్మ, శంకర్, రమేష్, మల్లికార్జున్, శ్రీనాథ్, మెతుకు కుమార్ పాల్గొన్నారు.



మూడుకొట్ల సెంటర్‌లో ఆందోళన చేస్తున్న సీపీఐ నాయకులు

మున్నేరుకు వరద ఉధృతి

డోర్నకల్, జూలై 31 : ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలకు డోర్నకల్ వద్ద మున్నేరువాగుకు వరదనీరు పోటెత్తింది. కొద్దిరోజులుగా డోర్నకల్ ప్రాంతంలో భారీ వర్షాలు కురియకపోయినప్పటికి మున్నేరుకు భారీగా వరదనీరు రావడంతో డోర్నకల్ మండలకేంద్రంతో పాటు ఉయ్యాలవాడ, చాంప్లాతండా ప్రాంతాల రైతులు మున్నేరుకు వస్తున్న వరదను చూసి సంతోషం వ్యక్తం చేస్తున్నారు. డోర్నకల్ ప్రాంతంలోని కుంటలు, చెరువుల్లోకి ఇప్పటి వరకు వర్షం నీరు రాకపోవడంతో రైతులు ఆ వరద నీటిని ఆశ్చర్యపోతున్నారు.



డోర్నకల్ మున్నేరుకు చేరిన వరద నీరు

తప్పుడు రిపోర్టు ఇచ్చారని.. స్కానింగ్ సెంటర్ ఎదుట ఆందోళన

నెహ్రూసెంటర్, జూలై 31 : తప్పుడు స్కానింగ్ రిపోర్టు మూలంగా ఓ యువకుడికి అవసరం లేకున్నా సర్జరీ చేసిన ఘటన మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానికులు, బంధువుల కథనం ప్రకారం. కురవి మండలం మొగిలిచర్ల శివారు జగ్యాతండాకు చెందిన యువకుడు బాదావత్ శ్రీనివాస్ జూలై 27న కడుపులో నొప్పి రావడంతో జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యుడిని ఆశ్రయించాడు. దీంతో సదరు వైద్యుడి సలహా మేరకు స్కానింగ్ సెంటర్‌కు వెళ్లి రిపోర్టు తీయించుకున్నాడు. సదరు స్కానింగ్ నిర్వాహకుడు 24 గంటల నొప్పి (అపెండెక్స్) ఉందని రిపోర్టు పేర్కొన్నాడు. ప్రైవేట్ ఆస్పత్రిలోవైద్యం చేయించుకునే స్థోమత లేకపోవడంతో బాధితుడు శ్రీనివాస్ స్కానింగ్ రిపోర్టును తీసుకుని జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో వైద్యుడిని సంప్రదించాడు. రిపోర్టును పరిశీలించిన వైద్యులు శ్రీనివాస్‌కు శస్త్రచికిత్స నిర్వహించి పరిశీలించారు. 24 గంటల నొప్పికి సంబంధించిన ఆనవాలు లేకపోవడంతో తిరిగి కుట్లు వేశారు. దీంతో అనవసరంగా సర్జరీ చేయించుకుని ఒళ్లుగుళ్ల చేసుకున్నామని బాధితుడి కుటుంబసభ్యులు, బంధువులు కలత చెంది స్కానింగ్ సెంటర్ ముందు బుధవారం ఆందోళన చేపట్టారు. తప్పుడు రిపోర్టు ఇచ్చిన స్కానింగ్ సెంటర్ నిర్వాహకుడు బాధితుడికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళనలో బాధితుడి బంధువులు బాదావత్ రవికుమార్, బాదావత్ వెంకటి, గంగి, సునీత, జ్యోతి, హుస్సేన్, బానోత్ రాందాస్ ఉన్నారు.



జిల్లా కేంద్రంలోని స్కానింగ్ సెంటర్ ముందు ఆందోళన చేస్తున్న బాధితుడి బంధువులు



జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడు బాదావత్ శ్రీనివాస్

రేపే బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70ఎంఎం - నారాయణగూడ 11.00,6.00

ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 4.15pm	సుధా - శాలిబండ 2.30pm
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 7.50pm	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 4.50pm
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 4.50pm	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 1.35pm
ఆర్.కె. - బంజారాహిల్స్ 4.40pm	సినీమాక్స్ - ఆర్.సి.పురం 1.40,7.45
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 10.20pm	సినీ ప్లానెట్ - కొంపల్లి 1.35pm
గలేరియా - పంజాగుట్ట 7.30pm	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.20,10.25
ఐకాన్ - హైటెక్‌సిటీ 4.40pm	ఏషియన్ రాధిక - కాప్రా 1.40pm
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 4.10pm	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 4.25pm
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 2.10pm	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.50pm
ప్రెస్టేజ్ మాల్ - గచ్చిబౌలి 1.45pm	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.30pm
అట్రియమ్ - గచ్చిబౌలి 4.00pm	మిరాజ్ సినిమాస్ - బాలానగర్ 7.40pm
ఎస్ఐ నోమ - మల్లాపూర్ 7.40pm	మిరాజ్ సినిమాస్ - చందానగర్ 2.00pm
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 4.40pm	సినీటౌన్ - మియాపూర్ 7.30pm
ఎం.పి మాల్ - కాచిగూడ 1.30pm	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 4.30pm
జిఎస్ఎమ్ - మదీనగూడ 7.50pm	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 1.15,4.15
నెక్లెస్ సత్య - కవాడిగూడ 4.40pm	మూవీటైమ్ - అమీర్‌పేట 8.00pm
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 4.10pm	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 8.00pm
మంజీరామాల్ - కూకట్‌పల్లి 4.50pm	స్కైమాల్ - సనత్‌నగర్ 7.30pm
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 5.15pm	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.30,2.30
మంత్రామాల్ - అత్తాపూర్ 10.15pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 11.05,7.20

ఎస్2 70 - వరంగల్ | శ్రీనివాస - కరీంనగర్ | వేణుమాల్ - నిజామాబాద్ | జెమిని - మంచిర్యాల | తిరుమల - సూర్యాపేట
జెమిని 70ఎంఎం - వరంగల్ | తిరుమల 70 - కరీంనగర్ | తిరుమల - మహబూబ్‌నగర్ | సినిమాస్ - గద్వాల్ | విజయ్ సినిమాస్ - మిర్యాలగూడ
శ్రీదేవి - హన్మకొండ | గీతా - నిజామాబాద్ | సినిమాస్ ఎస్ - ఆర్మూర్ | విష్ణురాజు సినిమాస్ - కోదాడ | మహేశ్ సినిమాస్ - నారాయణపేట

రేపే బ్రహ్మాండమైన విడుదల



మహాలక్ష్మీ 70ఎంఎం - కొత్తపేట 2.30,9.45
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.35,7.35
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.50,7.45
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 11.00,10.45
జె.పి.సినిమాస్ - చందానగర్ 4.55,10.35
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 12.10pm

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	జిఎస్ఎమ్ - మదీనగూడ	సినీ ప్లానెట్ - కొంపల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	ఏషియన్ రాధిక - కాప్రా
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ప్రెస్టేజ్‌మాల్ - గచ్చిబౌలి	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఆర్.కె. - బంజారాహిల్స్	అట్రియమ్ - గచ్చిబౌలి	మంత్రామాల్ - అత్తాపూర్	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	ఎస్ఐ నోమ - మల్లాపూర్	సుధా - శాలిబండ	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
గలేరియా - పంజాగుట్ట	జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	మూవీటైమ్ - అమీర్‌పేట
ఐకాన్ - హైటెక్‌సిటీ	ఎం.పి మాల్ - కాచిగూడ	ఏషియన్ సత్యం - అమీర్‌పేట	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి

ఎస్2 70 - వరంగల్ | గీతా - నిజామాబాద్ | సినిమాస్ - ఆర్మూర్
శ్రీదేవి - హన్మకొండ | వేణుమాల్ - నిజామాబాద్ | తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - కరీంనగర్ | GHR కాంప్లెక్స్ - కోదాడ | మరియు మీ అభిమాన థియేటర్లలో

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

ఉద్యోగ విరమణ పొందిన పోలీసులకు సత్కారం



ఉద్యోగ విరమణ పొందిన పోలీసులతో సీపీ అంబర్ కిషోర్ ఝూ

వరంగల్ క్రైం, జూలై 31: పోలీసుశాఖలో వివిధ హోదాల్లో విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన వారిని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ సత్కరించారు. బుధవారం హనుమకొండలోని కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉద్యోగ విరమణ పొందిన అదనపు డీసీపీ రాగ్యానాయక్, ఇన్‌స్పెక్టర్ దామోదర్, ఎస్సైలు గాలిబ్ షరీఫ్, కుమారస్వామి, ఏఎస్ఐలు సుధాకర్, మక్బూల్, మోహినొద్దిన్, ప్రేమ్‌సాగర్, ముసలయ్య, జైపాల్‌రావు, వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ అంజయ్యలను కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ సత్కరించి వారి సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో అదనపు డీసీపీలు సంజీవ్, సురేష్‌కుమార్, ఏసీపీ అనంతయ్య, ఆర్ఐలు శ్రీనివాస్, స్పర్షన్‌రాజ్, సతీష్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు శోభన్‌కుమార్ పాల్గొన్నారు.

రేపే బ్రహ్మాండమైన విడుదల



శ్రీకృష్ణ 70 ఎ/సి - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00	వెంకటేశ్వర 70 - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00	వెంకటసాయి 70 - కీసర 11.00,2.00,6.00,9.00

ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.20am	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.15am
పివిఆర్ - ఎర్రమంజిల్ 10.15am	జిఎస్ఎమ్ - మదీనగూడ 11.15am
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.15pm	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 3.40pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.05am	

సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
ఆర్.కె. - బంజారాహిల్స్	ప్రెస్టేజ్ మాల్ - గచ్చిబౌలి	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	అట్రియమ్ - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి
గలేరియా - పంజాగుట్ట	జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
ఐకాన్ - హైటెక్‌సిటీ	నెక్లెస్ సత్య - కవాడిగూడ	జె.పి.సినిమాస్ - చందానగర్

ఎస్2 70 - వరంగల్	తిరుమల - మహబూబ్‌నగర్	పరమేశ్వరి 70 - కొత్తకోట	నేషనల్ 70ఎంఎం - కల్వకుర్తి
శ్రీదేవి - హన్మకొండ	తిరందాస్ 70 - కరీంనగర్	వెంకటరమణ 70 - జడ్చర్ల	శ్రీనివాస 70 - ఆమనగల్
శ్రీనివాస - కరీంనగర్	GHR కాంప్లెక్స్ - కోదాడ	శ్రీనివాస 70 - చౌటుప్పల్	సాయి డీలక్స్ - నర్సాపూర్
గీతా - నిజామాబాద్	సినిమాస్ - ఆర్మూర్	వెంకటేశ్వర 70 - వలిగొండ	సత్యలక్ష్మీ 70 - అచ్చంపేట
వేణుమాల్ - నిజామాబాద్	శ్రీరమణ 70 - నాగర్ కర్నూల్	సూర్య కమం. 70 - నేరేడుచర్ల	వెంకటేశ్వర - కొల్లాపూర్
		లక్ష్మీ 70ఎంఎం - మాల్	

SKML MOTION PICTURES THRO GANESH BHARI 9299992173, 9296509333

రేపే బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00am
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound


మహాలక్ష్మి 70 - కొత్తపేట 11.15,6.15 | ప్రశాంత్ 70 - సికింద్రాబాద్ 11.00am

సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 7.25pm	మంత్రామాల్ - అత్తాపూర్ 12.00pm
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 7.10pm	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 11.30am
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 4.45pm	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 4.30pm
గలేరియా - పంజాగుట్ట 11.35am	సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.35pm
ఐకాన్ - హైటెక్‌సిటీ 2.10pm	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.40pm
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 5.00pm	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 7.30pm
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 7.55pm	ఏషియన్ రాధిక - కాప్రా 1.20pm
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 7.30pm	మిరాజ్ సినిమాస్ - బాలానగర్ 1.50pm
జిఎస్ఎమ్ - మదీనగూడ 7.15pm	మిరాజ్ సినిమాస్ - చందానగర్ 1.20pm
నెక్లెస్ సత్య - కవాడిగూడ 7.30pm	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.15am
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.30pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 10.50am

ఎస్2 70 - వరంగల్ | తిరుమల - కరీంనగర్ | GHR కాంప్లెక్స్ - కోదాడ | వెంకటేశ్వర - మహబూబ్‌నగర్ | అలంకార్ 70 - సూర్యాపేట
శ్రీదేవి - హన్మకొండ | గీతా - నిజామాబాద్ | సినిమాస్ - ఆర్మూర్ | ఆదిత్య 70ఎంఎం - ఖమ్మం | దేవి 70ఎంఎం - జడ్చర్ల
శ్రీనివాస - కరీంనగర్ | వేణుమాల్ - నిజామాబాద్ | తిరుమల - మహబూబ్‌నగర్ | బాలాజీ 70 - జగిత్యాల | మనోహర్ - నారాయణపేట

SUCHIN CINEMAS THRO NTR CINEMAS 9030161717

SUPER HIT నేడే చూడండి



సుదర్శన్ 35ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.00,9.15

తారకరామ 70ఎంఎం - కాచిగూడ 11.15,6.00

అర్జున్ 70ఎంఎం - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30	మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00	జ్యోతి 70 - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
రాజ్యలక్ష్మి 70ఎంఎం - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00	రంగ 70ఎంఎం - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00	ముకుంద్ 70 - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.45,5.15,10.45 తమిళ్ : 2.30,8.00	జిఎస్ఎమ్ - మదీనగూడ 10.20,1.25,4.30,7.30, 10.40 తమిళ్ : 4.00,9.50	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,5.00,8.00,11.00
ఎ.ఎం.బి - గచ్చిబౌలి 10.05,1.15,4.10,7.10 7.30,10.10,10.35 తమిళ్ : 10.20,4.20	నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.30,1.35,4.40,7.45,10.50	మిరాజ్ సినిమాస్ - బాలానగర్ 11.00,2.00,5.00,8.00,11.00
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.30,1.40,8.00 తమిళ్ : 4.50,11.00	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.30,1.15,4.20,7.25,10.30	మిరాజ్ సినిమాస్ - చందానగర్ 11.00,2.00,5.00,8.00,11.00
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.30,1.40,4.50,8.00, 11.00 తమిళ్ : 10.00,7.35	మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.30,1.30,4.30,7.35, 10.30 తమిళ్ : 7.30pm	సినీటౌన్ - మియాపూర్ 11.00,2.00,5.00,8.00,11.00
ఆర్.కె. - బంజారాహిల్స్ 10.30,1.40,4.50,8.00,11.00	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.30,1.30,4.30,7.30, 10.30 తమిళ్ : 7.30pm	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.00,2.00,5.00,8.00,11.00
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 10.30,1.20,4.30,7.40,10.50	మంత్రామాల్ - అత్తాపూర్ 10.30,1.30,4.30,7.30, 10.30 తమిళ్ : 7.50pm	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.20,1.15,4.15,7.00,10.15
గలేరియా - పంజాగుట్ట 10.00,1.10,4.20,7.30,10.40	సుధా - శాలిబండ 11.15,2.15,5.15,8.15,11.15	మూవీటైమ్ - అమీర్‌పేట 10.15,1.00,4.00,7.00, 10.00 తమిళ్ : 5.00pm
ఐకాన్ - హైటెక్‌సిటీ 10.30,1.40,4.50,8.00,11.00	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.30,1.30,4.30,7.35, 10.30 తమిళ్ : 8.05pm	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 9.00,11.30,2.15,5.00, 7.45,10.30 తమిళ్ : 5.15pm
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 10.10,1.20,4.30,7.40,10.50	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.35,1.40,4.35,7.35, 10.30 తమిళ్ : 4.25pm	స్కైమాల్ - సనత్‌నగర్ 10.15,1.00,4.00,7.00,10.00
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 10.20,1.10,4.20,7.30,10.40	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.45,1.40,4.45,7.40,10.40	టివోలి - సికింద్రాబాద్ 10.30,1.20,7.40,10.50
ప్రెస్టేజ్ మాల్ - గచ్చిబౌలి 1.30,7.50 తమిళ్ : 10.20,4.40,11.00	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.35,1.30,4.30,7.35,10.35	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 10.45,4.45,7.30,10.30
అట్రియమ్ - గచ్చిబౌలి 10.10,1.20,4.30,7.40,10.50	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.50,1.45,4.35,7.25,10.30	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.00,9.15
ఎస్ఐ నోమ - మల్లాపూర్ 10.00,1.10,4.20, 7.30 తమిళ్ : 10.40pm	ఏషియన్ రాధిక - కాప్రా 10.40,1.35,7.40, 10.45 తమిళ్ : 4.40pm	షా షహెన్‌షా - చింతల్ 11.15,2.30,6.15,9.30
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.20,1.25,4.30,7.30,10.40	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.45,1.40,4.35,7.30,10.40	మూవీమ్యాక్స్ - మౌలాలి 10.15,1.00,4.00,10.00 తమిళ్ : 10.30,4.30,7.30,10.30
ఎం.పి మాల్ - కాచిగూడ 10.10,4.30,7.40,10.40	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.35,1.30,4.30,7.35,10.35	జె.పి.సినిమాస్ - చందానగర్ 10.35,1.30,4.30,7.35,10.35
		అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 11.00,1.55,4.50,7.50, 10.20 తమిళ్ : 8.00pm

ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ 2.30,9.30	సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.30,2.45,6.15,9.30	శ్రీకృష్ణ 70 ఎ/సి - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00	శివరంజని 70 - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
శ్రీలక్ష్మి 70 - కర్మన్‌ఘాట్ 11.00,6.00	సంగీత 70 - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00	గోకుల్ 70ఎంఎం - ఎర్రగడ్డ 11.15,2.30,6.15,9.30	జగదాంబ 70 - ఘట్‌కేసర్ 11.00,2.00,6.00,9.00
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ 2.15,9.15	ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00	సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00	శ్రీసాయిపూజా 70 - సూరారం 11.00,2.00,6.00,9.00
ప్రశాంత్ 70 ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00	మహాలక్ష్మి 70 ఎ/సి - కొత్తపేట 11.15,2.30,6.15,9.30	వెంకటసాయి 70 - కీసర 11.00,2.00,6.00,9.00	స్వప్న 70 ఎ/సి - కాటేదాన్ 11.00,2.00,6.00,9.00
తాక్యూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00	సంపూర్ణ 70 - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00	శ్రీలక్ష్మి కమం 70 - అల్వాల్ 11.00,2.00,6.00,9.00	గణేష్ 70 ఎ/సి - శంషాబాద్ 11.15,2.15,6.00,9.00

GLOBAL CINEMAS RELEASE

నేడే బ్రహ్మాండమైన విడుదల




సంధ్య 35ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్	శ్రీలక్ష్మి 70ఎంఎం - కర్మన్‌ఘాట్	శ్రీదేవి 70ఎంఎం - చిలకలగూడ	వైజయంతి 70 ఎ/సి - నాచారం	సూపర్ 70 ఎ/సి - బాలాపూర్
జగదాంబ - ఘట్‌కేసర్	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్	భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల	సాయిరంగ 70 ఎ/సి - మియాపూర్	స్వప్న 35 ఎ/సి - కాటేదాన్
రామకృష్ణ 70 ఎ/సి - ఆబిడ్స్	శ్రీరాములు ఎ/సి - మూసాపేట్	సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్	అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్	శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట
మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి	తాక్యూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్	సంగీత 70 - ఆర్.సి.పురం	BR హైటెక్ - మాదాపూర్	లక్ష్మి 70 ఎంఎం - శంషాబాద్
ఇంద్ర నాగేంద్ర కాంప్లెక్స్ - కర్మన్‌ఘాట్	సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం	శ్రీ కృష్ణ 70ఎంఎం ఎ/సి - ఉప్పల్	విజేత 70 ఎ/సి - బోరబండ	రాఘవేంద్ర 70 - బీబీనగర్

సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ప్రెస్టేజ్ మాల్ - గచ్చిబౌలి	జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	మిరాజ్ సినిమాస్ - చందానగర్	టివోలి - సికింద్రాబాద్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	అట్రియమ్ - గచ్చిబౌలి	ఎం.పి మాల్ - కాచిగూడ	సినీ ప్లానెట్ - కొంపల్లి	సినీటౌన్ - మియాపూర్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ఆర్.కె. - బంజారాహిల్స్	ఎస్ఐ నోమ - మల్లాపూర్	జిఎస్ఎమ్ - మదీనగూడ	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	మంజీరామాల్ - కూకట్‌పల్లి	నెక్లెస్ సత్య - కవాడిగూడ	ఏషియన్ రాధిక - కాప్రా	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి	షా షహెన్‌షా - చింతల్
గలేరియా - పంజాగుట్ట	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట	మూవీమ్యాక్స్ - మౌలాలి
ఐకాన్ - హైటెక్‌సిటీ	మంత్రామాల్ - అత్తాపూర్	ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి	జె.పి.సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	సుధా - శాలిబండ	ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	స్కైమాల్ - సనత్‌నగర్	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	మిరాజ్ సినిమాస్ - బాలానగర్		

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

రేపే బ్రహ్మాండమైన విడుదల



ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 7.25pm	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 4.30pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.40am	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.45pm
ఏషియన్ రాధిక - కాప్రా 10.35pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 4.35pm

సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	జిఎస్ఎమ్ - మదీనగూడ	ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	నెక్లెస్ సత్య - కవాడిగూడ	ఎ.ఎం.బి. - గచ్చిబౌలి
ఆర్.కె. - బంజారాహిల్స్	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	సినీ ప్లానెట్ - కొంపల్లి
గలేరియా - పంజాగుట్ట	మిరాజ్ సినిమాస్ - బాలానగర్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఐకాన్ - హైటెక్‌సిటీ	మిరాజ్ సినిమాస్ - చందానగర్	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి
పివిఆర్ - ఎర్రమంజిల్	లక్ష్మీనరసింహ - మియాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట
పివిఆర్ - ముసారాంబాగ్	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి	టివోలి - సికింద్రాబాద్
ప్రెస్టేజ్‌మాల్ - గచ్చిబౌలి	మంజీరామాల్ - కూకట్‌పల్లి	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
అట్రియమ్ - గచ్చిబౌలి	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	షా షహెన్‌షా - చింతల్
ఎస్ఐ నోమ - మల్లాపూర్	మంత్రామాల్ - అత్తాపూర్	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	సుధా - శాలిబండ	మూవీమ్యాక్స్ - మౌలాలి
ఎం.పి మాల్ - కాచిగూడ	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల

PVR INOX PICTURES RELEASE: 9963883444

రేపే బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్	శ్రీకృష్ణ 70ఎంఎం ఎ/సి - ఉప్పల్	అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్	సూపర్ 70 ఎ/సి - బాలాపూర్
మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి	వైజయంతి 70 ఎ/సి - నాచారం	BR హైటెక్ - మాదాపూర్	శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట
భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల	సాయిరంగ 70 - మియాపూర్	విజేత 70 ఎ/సి - బోరబండ	లక్ష్మి 70 ఎంఎం - శంషాబాద్

సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ప్రెస్టేజ్ మాల్ - గచ్చిబౌలి	జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	మిరాజ్ సినిమాస్ - చందానగర్	టివోలి - సికింద్రాబాద్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	అట్రియమ్ - గచ్చిబౌలి	ఎం.పి మాల్ - కాచిగూడ	సినీ ప్లానెట్ - కొంపల్లి	సినీటౌన్ - మియాపూర్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ఆర్.కె. - బంజారాహిల్స్	ఎస్ఐ నోమ - మల్లాపూర్	జిఎస్ఎమ్ - మదీనగూడ	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	మంజీరామాల్ - కూకట్‌పల్లి	నెక్లెస్ సత్య - కవాడిగూడ	ఏషియన్ రాధిక - కాప్రా	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి	షా షహెన్‌షా - చింతల్
గలేరియా - పంజాగుట్ట	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట	మూవీమ్యాక్స్ - మౌలాలి
ఐకాన్ - హైటెక్‌సిటీ	మంత్రామాల్ - అత్తాపూర్	ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి	జె.పి.సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	సుధా - శాలిబండ	ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	స్కైమాల్ - సనత్‌నగర్	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	మిరాజ్ సినిమాస్ - బాలానగర్		

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

రేపే బ్రహ్మాండమైన విడుదల



దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్ 11.30,2.30

మహాలక్ష్మి కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట 11.15,6.15	సాయిపూజ థియేటర్ - సూరారం 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00	తాక్యూరి 70ఎంఎం - ఇసిఐఎల్ 11.00,2.00,6.00,9.00
ఆరాధన 70ఎంఎం - తార్నాక 11.00,2.00,6.00,9.00	శ్రీప్రేమ 70ఎంఎం - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00

ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి 10.30am	పివిఆర్ - ముసారాంబాగ్ 2.10pm	సుధ - శాలిబండ 12.00pm	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 12.00pm
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 2.05pm	అట్రియమ్ - గచ్చిబౌలి 1.25pm	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 7.55pm	సినిమాస్ - చందానగర్ 8.00pm
ఫోరంమాల్ - కూకట్‌పల్లి 5.15pm	జిఎస్ఎమ్ - మదీనగూడ 4.40pm	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.20pm	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00am
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 2.10pm	నెక్లెస్ సత్య - కవాడిగూడ 11.30am	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.55,4.45	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15am
గలేరియా - పంజాగుట్ట 7.55pm	సిసిపిఎల్ - మల్కాజ్‌గిరి 3.00pm	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.45,4.50	షా షహెన్‌షా - చింతల్ 11.30am
ఐకాన్ - హైటెక్‌సిటీ 2.05pm	మంజీరామాల్ - కూకట్‌పల్లి 12.30pm	ఏషియన్ రాధిక - కాప్రా 1.45,7.20	జె.పి.సినిమాస్ - చందానగర్ 1.45,7.40
పివిఆర్ - ఎర్రమంజిల్ 2.15pm	మంత్రామాల్ - అత్తాపూర్ 1.55pm	సినిమాస్ - బాలానగర్ 5.00pm	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 11.20am

ఎస్2 70 ఎ/సి - వరంగల్	సినిమాస్ 70 - ఆర్మూర్	శ్రీనివాస - మహబూబ్‌నగర్	లక్ష్మి 70ఎంఎం - కోరుట్ల	సినిమాక్స్ ఎ/సి - వికారాబాద్	వెంకటరమణ ఎ/సి - మక్తల్	శాంతమహల్ - తాండూర్
శ్రీదేవి ఎ/సి - హన్మకొండ	తిరుమల - మహబూబ్‌నగర్	దేవి 70ఎంఎం ఎ/సి - జడ్చర్ల	తార 70ఎంఎం - పాల్వంచ	అశ్విని క.మం - తొర్రూర్	శ్రీమాధవ్ ఎ/సి - విజా	శ్రీనివాస - గోదావరిఖని
శ్రీనివాస 70 - కరీంనగర్	నటరాజ్ 70 - నిజామాబాద్	మనోహర్ 70 - నారాయణపేట	జెమిని ఎ/సి - మంచిర్యాల	సాయిరాం 70 - అచ్చంపేట	సాయిబాబా - షాద్‌నగర్	దుర్గ క.మం - జగిత్యాల
గీతా 70 - నిజామాబాద్	మోహన్ 70 - జహీరాబాద్	అలంకార్ 70 - సూర్యపేట	వెంకటేశ్వర - గద్వాల్	శ్రీరమణ 35 - నాగర్‌కర్నూల్	శ్రీసాయిదత్త కాంప్లెక్స్ - మెదక్	శ్రీరామశ్రీనివాస - సుల్తానాబాద్
వేణుమాల్ - నిజామాబాద్	బాలాజీ 70 ఎ/సి - సత్తుపల్లి	హరిహర క.మం - జమ్మికుంట	అన్నపూర్ణ - హుజురాబాద్	విజయ డీలక్స్ - పరకాల	అశోక 70 - కల్వకుర్తి	కనకదుర్గ 70 - గంగావతి
GHR కాంప్లెక్స్ 70 - కోదాడ	ప్రియా కాంప్లెక్స్ - కామారెడ్డి	లక్ష్మి 70ఎంఎం - మెట్‌పల్లి	మణికంఠ ఎ/సి - చేవెళ్ళ	ఊర్వశి ఎ/సి - భూపాలపల్లి		

SURAKSHA ENTERTAINMENT MEDIA

మల్టీప్లెక్స్: 150/-, సింగల్ స్క్రీన్: 110/- 80/- 50/-



సప్తగిరి 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ | లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ | అంజలి 70 ఎ/సి - సికింద్రాబాద్ | తాక్యూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్

సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ప్రెస్టేజ్ మాల్ - గచ్చిబౌలి	జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	మిరాజ్ సినిమాస్ - చందానగర్	టివోలి - సికింద్రాబాద్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	అట్రియమ్ - గచ్చిబౌలి	ఎం.పి మాల్ - కాచిగూడ	సినీ ప్లానెట్ - కొంపల్లి	సినీటౌన్ - మియాపూర్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ఆర్.కె. - బంజారాహిల్స్	ఎస్ఐ నోమ - మల్లాపూర్	జిఎస్ఎమ్ - మదీనగూడ	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	మంజీరామాల్ - కూకట్‌పల్లి	నెక్లెస్ సత్య - కవాడిగూడ	ఏషియన్ రాధిక - కాప్రా	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి	షా షహెన్‌షా - చింతల్
గలేరియా - పంజాగుట్ట	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట	మూవీమ్యాక్స్ - మౌలాలి
ఐకాన్ - హైటెక్‌సిటీ	మంత్రామాల్ - అత్తాపూర్	ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి	జె.పి.సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	సుధా - శాలిబండ	ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	స్కైమాల్ - సనత్‌నగర్	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	మిరాజ్ సినిమాస్ - బాలానగర్		

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

వరంగల్ అదనపు డీఎంహెచ్‌ఓగా డాక్టర్ సాంబశివరావు

- హనుమకొండకు అప్పయ్య వచ్చే అవకాశాలు

వరంగల్ మెడికల్, జూలై 31: వరంగల్ జిల్లా అదనపు వైద్య, ఆరోగ్యశాఖ అధికారిగా ప్రస్తుతం వర్క్‌ఆర్డర్‌పై హనుమకొండ డీఎంహెచ్‌ఓగా కొనసాగుతున్న డాక్టర్ బి.సాంబశివరావు బదిలీ అయ్యారు. ఇప్పటి వరకు ఈ స్థానంలో కొనసాగిన డాక్టర్ జాటోత్ సుధార్‌సింగ్ హైదరాబాద్ గాంధీ ఆస్పత్రి సివిల్ సర్జన్ ఆర్‌ఎంవోగా బదిలీ అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం జీవో ఆర్టీ నెంబర్ 415 విడుదల చేసింది. అదే విధంగా ఎంజీఎం ఆస్పత్రి సివిల్ సర్జన్ ఆర్‌ఎంవో డాక్టర్ బి.హరీశ్‌రాజ్ మంచిర్యాల జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి బదిలీ అయ్యారు.

అప్పయ్య..

హనుమకొండ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారిగా డాక్టర్ అప్పయ్య గతంలో పదోన్నతి పొందారు. అయినప్పటికీ వర్క్ ఆర్డర్‌పై ములుగు జిల్లా డీఎంహెచ్‌గానే కొనసాగుతున్నారు. ఈ క్రమంలో మహబూబ్‌నగర్ జిల్లా డీఎంహెచ్‌వోగా కొనసాగుతున్న డాక్టర్ బి.సాంబశివరావు వర్క్ ఆర్డర్‌పై ఇంతకాలం హనుమకొండ డీఎంహెచ్‌వోగా కొనసాగారు. అయితే డాక్టర్ సాంబశివరావు వరంగల్ వైద్య, ఆరోగ్య శాఖకు మారడంతో డాక్టర్ అప్పయ్య హనుమకొండకు వచ్చే అవకాశాలున్నాయని ఉద్యోగులు చెబుతున్నారు. అయితే డాక్టర్ అప్పయ్య హనుమకొండకు వచ్చేందుకు సుముఖంగా లేరని తెలుస్తోంది. అదే విధంగా వరంగల్ డీఎంహెచ్‌ఓగా కొనసాగుతున్న డాక్టర్ కె.వెంకటరమణ కరీంనగర్‌లో విధులు నిర్వర్తించాల్సి ఉన్నప్పటికీ వర్క్ ఆర్డర్‌పై వరంగల్‌లో కొనసాగుతున్నారు. ప్రస్తుతం సాధారణ బదిలీలతో అసలు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఎవరనే అయోమయం వైద్య వర్గాల్లో కొనసాగుతోంది. ఎంజీఎం ఆస్పత్రి సివిల్ సర్జన్ ఆర్‌ఎంవో పోస్టు ప్రస్తుతం ఖాళీగా ఉంది.

భారీగా రిజిస్ట్రార్ల బదిలీలు

- ఉమ్మడి జిల్లాలోని 12 మంది సబ్ రిజిస్ట్రార్ల స్థాన చలనం
- జిల్లాకు 15 మంది రిజిస్ట్రార్ల రాక
- జిల్లా రిజిస్ట్రార్ రవి హైదరాబాద్‌కు బదిలీ



రాంనగర్, జూలై 31: వరంగల్ జిల్లా రిజిస్ట్రార్ హరికోట్ల రవి హైదరాబాద్‌కు బదిలీ అయ్యారు. శాఖ డీఐజీ సుభాషిణికి జిల్లా రిజిస్ట్రార్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు. బుధవారం రిజిస్ట్రేషన్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ జిల్లాల రిజిస్ట్రార్‌లతో పాటు సబ్ రిజిస్ట్రార్లను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా రిజిస్ట్రార్‌తో పాటు 12మంది సబ్ రిజిస్ట్రార్‌లు పొరుగు జిల్లాలలకు బదిలీ అయ్యారు. వరంగల్ జిల్లాకు ఒక జిల్లా రిజిస్ట్రార్ స్థాయి అధికారితో పాటు 14 మంది సబ్ రిజిస్ట్రార్‌లు బదిలీపై వస్తున్నారు. ఆదిలాబాద్ నుంచి జిల్లా రిజిస్ట్రార్ స్థాయి అధికారి ఫణిందర్ బదిలీపై వరంగల్‌కు వస్తున్నప్పటికీ ఆయనను ఆడిట్‌కు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా రిజిస్ట్రార్ రవి హైదరాబాద్‌కు బదిలీ కాగా, ఆయన స్థానంలో ఎవరినీ కేటాయించలేదు. డీఐజీ సుభాషిణికి అదనపు బాధ్యతలు అప్పగించారు.

వరంగల్ నుంచి బదిలీ అయిన సబ్ రిజిస్ట్రార్‌లు

పేరు	ప్రస్తుతం	బదిలీ ప్రదేశం
డి.సుజాత	వరంగల్ (డీఐజీ కార్యాలయం)	జగిత్యాల
టి.సంపత్‌కుమార్	జనగామ	ఖమ్మం
ఆర్.రాజు	వరంగల్ జిల్లా కార్యాలయం	మధిర
కె.మోసెస్ భాస్కర్	ఆడిట్ వరంగల్	సత్తుపల్లి
వి.వేణుమాధవ్	ఏఆర్‌సీ వరంగల్	కొత్తగూడెం
ఎ.కార్తీక్	ఖిలా వరంగల్	ఖమ్మం
టి.భాగ్యలక్ష్మీ	భీమదేవరపల్లి	ఖమ్మం (ఆడిట్)
ఎస్.రాంకిషోర్	నర్సంపేట	ఖమ్మం
మసియోద్దిన్	వరంగల్ రూరల్	కొల్లూరు
జి.అరుణ	వర్ధన్నపేట	ఖమ్మం రూరల్
ఎ.క్రిష్ణయ్య	చేర్యాల	కామారెడ్డి
అమ్జద్	వరంగల్	స్టేషన్‌ఘన్‌పూర్

వరంగల్‌కు వస్తున్న సబ్ రిజిస్ట్రార్‌లు

పేరు	ప్రస్తుతం	బదిలీ ప్రదేశం
ఎ.రవీంద్రబాబు	ఖమ్మం	మహబూబాబాద్
జె.రాంనర్సింహరావు	కుసుమంచి (ఖమ్మం)	వరంగల్ జిల్లా కార్యాలయం
జె.కిషన్‌నాయక్	జగిత్యాల	భీమదేవరపల్లి
ఎ.తిరమల్‌రావు	ఐజీ కార్యాలయం	ఆడిట్ వరంగల్
ఆర్.రాము	మంచిర్యాల	భూపాలపల్లి
ఎం.దిలీప్‌చంద్ర గోపాల్	ఐజీ కార్యాలయం	ములుగు
జి.రాంకుమార్	కొత్తగూడెం	వరంగల్ (డీఐజీ కార్యాలయం)
బి.సైదులు	ఇల్లందు	వరంగల్ రూరల్
డి.సుజన్‌కుమార్	ఖమ్మం	పరకాల
పి.యామిని	ఖమ్మం	ఏఆర్‌సీ వరంగల్
ఎ.గిరిధర్	మధిర	నర్సంపేట
జి.నరేంద్ర	ఖమ్మం	ఖిలా వరంగల్
డి.ఆనంద్	కొల్లూరు	వరంగల్ జిల్లా కార్యాలయం
వి.ప్రభాకర్‌రావు	సత్తుపల్లి	వర్ధన్నపేట

బల్దియాలో బదిలీల పర్వం

- 4 ఏఈలు 26 మంది పీహెచ్ వర్కర్లకు స్థానచలనం

వరంగల్ కార్పొరేషన్, జూలై 31: గ్రేటర్ వరంగల్ పరిధిలో సాధారణ బదిలీలలో భాగంగా 4 గురు ఏఈలను 26 మంది పీహెచ్ (పబ్లిక్ హెల్త్) వర్కర్లను బదిలీ చేస్తూ బుధవారం బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే ఉత్తర్వులు జారీ చేశారు. ఏఈలలో అరవింద, రమ్యకృష్ణ, రోజారాణి, రాజేశ్వరీలను వివిధ ప్రాంతాలకు బదిలీ చేశారు. అదే విధంగా 4వ తరగతి ఉద్యోగుల విభాగంలో 3 శానిటరీ జవాన్లు, 6 అటెండర్లు, 1 లైన్‌మెన్, 1 వాచ్‌మెన్, 2 పంప్‌ఆపరేటర్లు, 13 మంది పబ్లిక్ హెల్త్ (పీహెచ్) వర్కర్లులకు పరకాల మున్సిపాలిటీకి స్థానచలనం కలిగించారు. వీరిస్థానంలో ఇంకా ఎవరినీ భర్తీ చేయలేదు. అదే విధంగా ఇటీవల బల్దియా నుంచి బదిలీపై వెళుతున్న సీపీ వెంకన్న, అకౌంట్స్ అధికారి వెంకటేశ్వర్లు, ఈఈ బీఎల్ శ్రీనివాస్, డీఈలు సంజయ్, ఇర్షద్ జహాన్‌లకు బదిలీ ఆర్డర్లు అందించారు. బుధవారం బదిలీ ఐన సిబ్బంది ఒకటి, రెండు రోజుల్లో రిలీవ్ ఆర్డర్లను తీసుకుని బదిలీ స్థానాల్లో రిపోర్టు చేయాలని కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు.

ఎంజీఎం హెడ్ నర్సులు..

వరంగల్ మెడికల్, జూలై 31: ఎంజీఎం ఆస్పత్రిలో పని చేస్తున్న హెడ్ నర్సులు బదిలీపై ఆదిలాబాద్‌కు బదిలీ అయ్యారు. హెడ్ నర్సులు మల్టీజోన్ కావడంతో ఎక్కువ మంది ఆదిలాబాద్ రిమ్స్‌కు బదిలీ అయ్యారు. బుధవారం సాయంత్రం ఉత్తర్వులు విడుదలయ్యాయి. ఆదిలాబాద్ నుంచి హెడ్ నర్సులు ఎంజీఎంకు బదిలీపై వచ్చారు. ఇప్పటికే ఎంజీఎంలో ప్రొఫెసర్ల నుంచి మొదలుకొని స్టాఫ్‌నర్సుల వరకు భారీ సంఖ్యలో బదిలీలు జరిగాయి. కాగా, ఆగస్టు ఒకటి నుంచి బదిలీలపై నిషేధం విధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో ఎంఎస్ నెంబరు 87ను బుధవారం విడుదల చేసింది.

తహసీల్దార్లకు స్థానచలనం

హనుమకొండ కలెక్టరేట్, జూలై31: హనుమకొండ జిల్లాలో పని చేస్తున్న పలువురు తహసీల్దార్‌లు, డిప్యూటీ తహసీల్దార్‌లు, సీనియర్ అసిస్టెంట్‌లను బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఖమ్మం జిల్లాలో పని చేస్తున్న గౌరీశంకర్ బదిలీపై హనుమకొండ కలెక్టర్‌లో తహసీల్దార్‌గా నియామకం అయ్యారు. కలెక్టరేట్‌లో తహసీల్దార్‌గా పనిచేస్తున్న సురేష్ కమలాపూర్ తహసీల్దార్‌గా బదిలీ చేశారు. హనుమకొండ జిల్లాలో పనిచేస్తున్న ఐదుగురు డిప్యూటీ తహసీల్దార్‌లను, ముగ్గురు సీనియర్ అసిస్టెంట్‌లను పాలనాదృష్ట్యా బదిలీ చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు.

డిగ్రీ కళాశాల అధ్యాపకుల బదిలీ

- ఉమ్మడి వరంగల్‌లో దాదాపు 200 స్థాన చలనం

కేయూ క్యాంపస్, జూలై 31: ఉమ్మడి వరంగల్ వ్యాప్తంగా దాదాపు 200 డిగ్రీ కళాశాల అధ్యాపకుల బదిలీ జరిగాయి. ప్రస్తుతం పనిచేస్తున్న కళాశాలల నుంచి బదిలీ పొందిన అధ్యాపకులందరూ బుధవారం రిలీవ్ అర్డర్లు పొందారు. అత్యధికంగా హనుమకొండ కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి 51 మంది, పింగిళి మహిళ డిగ్రీకళాశాల నుంచి 27 మంది, నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి 27 మంది, రంగశాయిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మహబూబాబాద్, వర్ధన్నపేట, తొర్రూరు, మర్రిపెడ బంగ్లా, ఏటూరునాగారం, ములుగు, పరకాల, జనగామ, ములుగు ప్రభుత్వ డిగ్రీకళాశాల నుంచి దాదాపు 200 మంది అధ్యాపకులు బదిలీ అయ్యారు. హనుమకొండ నుంచి ఎక్కువ మంది అధ్యాపకులు జమ్మికుంట, సిద్ధి పేట, గజ్వేల్, గోదావరిఖని, తొర్రూరు, మహబూబాబాద్, వర్ధన్నపేట కళాశాలకు బదిలీపై వెళ్లారు. వరంగల్ ఉమ్మడి జిల్లాలోని చాలామంది అధ్యాపకులు పింగళి, కేడీసీ, రంగశాయిపేట, నర్సంపేట, పరకాల, ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు బదిలీపై వచ్చారు. వీరంతా గురువారం కొత్తగా పోస్టింగ్ పొందిన కళాశాలల్లో జాయిన్ కానున్నారు. బదిలీలు పొందిన వారిలో మహబూబాబాద్, మర్రిపెడ బంగ్లా, జనగామ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాళ్లు కూడా ఉన్నట్లు సమాచారం. ఇటీవల కాంట్రాక్టు అధ్యాపకులుగా ఉండి రెగ్యులరైన అధ్యాపకులకు బదిలీల్లో అవకాశం కల్పించలేదు.

మార్కెటింగ్ శాఖలో...

వరంగల్ వ్యవసాయం, జూలై 31: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సాధారణ బదిలీల్లో భాగంగా మార్కెటింగ్ శాఖలో ఇద్దరు డీఎంవోలకు, ఇద్దరు అకౌంటెంట్లకు, 10మంది గ్రేడ్-2 కార్యదర్శులకు స్థాన చనలం కలిగింది. ఈ మేరకు బుధవారం మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ లక్ష్మీభాయి ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీల వివరాలిలా ఉన్నాయి.

ఇద్దరు డీఎంవోలు

మార్కెటింగ్ శాఖ ప్రధాన కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా పని చేస్తున్న అనురాధను వరంగల్ డీఎంవో(డిస్ట్రిక్ట్ మార్కెటింగ్ ఆఫీసర్)గా బదిలీ చేశారు. అలాగే నల్గొండ డీఎంవోగా పనిచేస్తున్న ఎంఎ అలీంను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీఎంవోగా బదిలీ చేశారు.


ఇద్దరు అకౌంటెంట్లు

ఇద్దరు అకౌంటెంట్లకు స్థాన చలనం కలిగింది. గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీలో అకౌంటెంట్‌గా పనిచేస్తున్న జి.సుకన్యను వరంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీకి బదిలీ అయ్యారు. అదేవిధంగా వరంగల్ మార్కెట్‌లో అకౌంటెంట్‌గా పనిచేస్తున్న రాజ్‌కుమార్‌ను గడ్డి అన్నారం మార్కెట్ కమిటీకి బదిలీ చేశారు.

10 మంది గ్రేడ్-2 కార్యదర్శులు..

ఖమ్మం మార్కెట్ గ్రేడ్-2 కార్యదర్శిగా పనిచేస్తున్న బి.బజరును ఎక్‌నూర్ మార్కెట్‌కు, గడ్డిఅన్నారం మార్కెట్‌లో గ్రేడ్-2 కార్యదర్శిగా పనిచేస్తున్న సి.వెంకటలక్ష్మిని వలిగొండ మార్కెట్‌కు బదిలీ చేశారు. పరిగి మార్కెట్ కమిటీలో గ్రేడ్-2 కార్యదర్శిగా పనిచేస్తున్న ఆర్.సుదర్శన్‌రావును భువనగిరి మార్కెట్‌కు, భువనగిరి మార్కెట్‌లో గ్రేడ్-2 కార్యదర్శిగా పనిచేస్తున్న డి.అజిత్ రావును వరంగల్ మార్కెట్‌కు, హుజూర్‌నగర్ మార్కెట్‌లో గ్రేడ్-2 కార్యదర్శిగా పనిచేస్తున్న డి.ప్రభాకర్‌ను హుస్నాబాద్ మార్కెట్‌కు, నిజామాబాద్ మార్కెట్‌లో గ్రేడ్-2 కార్యదర్శిగా పని చేస్తున్న విజయ్‌కిషోర్‌ను పరిగి మార్కెట్‌కు, ఏక్‌నూర్ మార్కెట్‌లో గ్రేడ్-2 కార్యదర్శిగా పనిచేస్తున్న ఎస్.శ్రీనివాస్‌రావును నూగూరు(చర్ల) మార్కెట్‌కు, వలిగొండ మార్కెట్‌లో గ్రేడ్-2 కార్యదర్శిగా పనిచేస్తున్న ఎండి.వహీద్‌ను గడ్డిఅన్నారం మార్కెట్‌కు, హుస్నాబాద్ మార్కెట్‌లో గ్రేడ్-2 కార్యదర్శిగా పనిచేస్తున్న వి.సృజన్‌బాబును ఖమ్మం మార్కెట్‌కు, నూగూరు(చర్ల) మార్కెట్‌లో గ్రేడ్-2 కార్యదర్శిగా పనిచేస్తున్న ఎంఎ గనీని హుజూర్‌నగర్ మార్కెట్‌కు బదిలీ చేశారు.





ఆర్టీసీ కండక్టర్‌పై ప్రయాణికురాలి దాడి

- బానెట్‌పై కూర్చోవద్దన్నందుకు ఆగ్రహం
- ములుగు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు



కండక్టర్ కమలాకర్‌రెడ్డిపై దాడి చేస్తున్న మహిళ, ఆమె కుమారుడు



బస్సు కండక్టర్ కమలాకర్

ములుగు, జూలై 31: బానెట్‌పై కూర్చోవద్దన్నందుకు ఆగ్రహించిన ఓ మహిళ తన కుమారుడితో కలిసి ఆర్టీసీ కండక్టర్‌పై దాడిచేసింది. ములుగు జిల్లా మల్లంపల్లి వద్ద బుధవారం సాయంత్రం ఈ ఘటన చోటుచేసుకుంది. కండక్టర్ సి.హెచ్.కమలాకర్ తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్-2 డిపోకు చెందిన ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ బస్సు (టీజీ03టీ 0459) హైదరాబాద్ నుంచి ఏటూరునాగారం వెళ్తున్న క్రమంలో హనుమకొండ జిల్లా ఆత్మకూరులో ఓ మహిళ ఎక్కింది. బస్సులో సుమారు 70మంది ప్రయాణికులు ఉండగా, సీట్లు లేకపోవడంతో డ్రైవర్ పక్కన ఉన్న బానెట్‌పై కూర్చుంది. అక్కడ కూర్చోవడం ప్రమాదకరమని, బస్సులోపలికి వెళ్లాలని డ్రైవర్ కార్తీక్, కండక్టర్ సీహెచ్.కమలాకర్ సదరు మహిళకు సూచించారు. దీంతో ఆగ్రహానికి గురైన ఆమె కండక్టర్‌ను దుర్భాషలాడింది. దీంతో బస్సును నిలిపిన డ్రైవర్, కండక్టర్ ఆత్మకూరు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశారు. ఆ మహిళను అక్కడే దించి బయల్దేరారు. అయితే తన కుమారుడితో కలిసి ద్విచక్రవాహనంపై బస్సును వెంబడించి ములుగు మండలం మల్లంపల్లి వద్ద ఆపారు. ఆ మహిళ కండక్టర్‌పై చెప్పులేపగా వెంట వచ్చిన ఆమె కుమారుడు చేయి చేసుకున్నాడు. ఈ దాడి దృశ్యాలను డ్రైవర్ తన సెల్‌ఫోన్‌లో రికార్డు చేశారు. అనంతరం ములుగుకు వచ్చి స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఆర్టీసీ కండక్టర్‌పై దాడిచేసిన ఘటనలో ప్రయాణికురాలు సుక్క లలిత, ఆమె కుమారుడు దినేష్‌పై ములుగు పోలీసులు కేసు నమోదు చేశారు. కండక్టర్ కమలాకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై-2 రామకృష్ణ తెలిపారు. కండక్టర్‌పై దాడిచేసిన మహిళ స్వగ్రామం ములుగు జిల్లా మంగపేట మండలం కమలాపురమని తెలుస్తోంది.


ఎత్తిపోతలు ఎలా?!

5వ పేజీ తరువాయి

నుంచి వంగాలపల్లి, మల్లక్కపల్లి, ధర్మారం వరకు మూడో లిఫ్టు పనులు పూర్తి చేయాల్సి ఉంది. వీటితో ఇంకా 3వేల ఎకరాలకు పైగా భూసేకరణ చేయాల్సి ఉంది. పైవీటన్నింటికీ మరో రూ.3,588కోట్ల నిధులు అవసరంగా అధికారులు గుర్తించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. అయితే ప్రభుత్వం బడ్జెట్‌లో నిధులు కేటాయించకపోవటంతో ఈ ఏడాది కూడా పూర్తిస్థాయిలో దేవాదుల ఎత్తిపోతలపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

బడ్జెట్‌లో ప్రాధాన్యత ఏదీ?

ఉమ్మడి వరంగల్ జిల్లాలో కీలకమైన ప్రాజెక్టుల్లో దేవాదుల మొదటిది. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే ఉమ్మడి వరంగల్ జిల్లాలో సుమారు 5లక్షల ఎకరాలకు సాగు నీరు అందుతుంది. అయితే 20ఏళ్లుగా ఏ ప్రభుత్వం కూడా ఆశించిన స్థాయిలో నిధులు కేటాయింపులు ఉండటం లేదు. దీంతో దేవాదుల ప్రాజెక్టు అంచనాలు పెరుగుతున్నాయి. ఇప్పటికే రూ.13,911.88కోట్ల నిధులను ఖర్చు చేయగా, 2023లో ప్రాజెక్టు అంచనా బడ్జెట్‌ను రూ.17వేల కోట్లకు పెంచారు. కాగా, ఇంజనీర్లు పంపించిన నివేదికపై ఇటీవల భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నేతృత్వంలో సమీక్ష నిర్వహించారు. నగర ప్రాంతంలో భూసేకరణతో పాటు మరికొన్ని పనులను మినహాయించి రూ.625కోట్లతో దేవాదుల మూడోదశ నీటిని ఎత్తిపోసేలా ప్రణాళిక రూపొందించారు. రూ.1,000కోట్ల లోపు బడ్జెట్‌తో పూర్తి అయ్యే ప్రాజెక్టులను గుర్తించి 2025 మార్చిలోగా పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. వీటిలో ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని దేవాదుల ప్రాజెక్టును పూర్తి చేసేందుకు ప్రభుత్వం తొలి ప్రాధాన్యత ఇస్తుందని భావించినప్పటికీ బడ్జెట్‌లో నిధుల కేటాయింపులే లేకపోవటంతో రైతుల్లో ఆందోళన వ్యక్తం అవుతోంది. కేవలం రూ.78.04కోట్లు దేవాదుల ప్రాజెక్టు నిర్వహణ, ఇతర ఖర్చుల కోసం కేటాయింపులు చేసింది. అలాగే సమ్మక్క బ్యారేజీ కోసం రూ.30.05కోట్లు మంజూరు చేసింది. దీంతో దేవాదుల పనులకు ఈ ఏడాది కూడా నిధుల కొరత తప్పదనే చర్చ జరుగుతోంది. ఫలితంగా మూడో దశ దేవాదుల పనులు పూర్తి అయినప్పటికీ 6లక్షల ఎకరాలకు సాగునీరు అందించటం సాధ్యం కాదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ ప్రాధాన్యత ప్రాజెక్టుల్లో ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి ఒక్క ప్రాజెక్టుకు కూడా ప్రాధాన్యత ఇవ్వకపోవటంపై ఓరుగల్లు నేతల తీరుపై రైతుల్లో అసంతృప్తి వ్యక్తం అవుతోంది. పొరుగున ఉన్న ఖమ్మం, నల్లగొండ జిల్లాలకు భారీగా ప్రాజెక్టులకు నిధులు కేటాయింపులు జరిగితే, ఉమ్మడి వరంగల్‌కు మాత్రం సాగునీటి ప్రాజెక్టులకు నిధుల కొరత ఉండటంపై ఆందోళన వ్యక్తం అవుతోంది.





ఆధునిక సాగు పద్ధతులతో రైతులకు మేలు

వరంగల్ చాంబర్ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి • మార్కెట్‌లో వ్యవసాయ పరికరాల ప్రదర్శన



సబ్సిడీపై పవర్ టిల్లర్ కొనుగోలు చేసిన రైతుకు బిల్లు అందిస్తున్న రవిందర్‌రెడ్డి, నిర్మల

వరంగల్ వ్యవసాయం, జూలై 31: వ్యవసాయ రంగంలో మ్యాన్ పవర్ తగ్గిన నేపథ్యంలో ఆధునిక సాగు పద్ధతుల ద్వారా అధిక ఆదాయం పొందే అవకాశాలున్నాయని వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ ఆవరణలోని మన అగ్రిటెక్‌లో లబ్ధి అర్జున్ సంస్థ ఆధ్వర్యంలో వ్యవసాయ పరికరాల ప్రదర్శన, రైతులకు సబ్సిడీపై విక్రయించగా, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా బొమ్మినేని రవీందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ ఉన్నత శ్రేణి కార్యదర్శి పోలెపాక నిర్మల హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. రవీందర్‌రెడ్డి, నిర్మలకు మన అగ్రిటెక్ సంస్థ నిర్వాహకుడు రమేష్ వ్యవసాయ సాగు విధానంలో ఆధునిక పరికరాల గురించి వివరించగా వాటిని పరిశీలించి రైతులకు మంచిగా పనికి వస్తాయని సంతృప్తి చెందారు. ఈ సందర్భంగా రవీందర్‌రెడ్డి, నిర్మల మాట్లాడుతూ.. వ్యవసాయం పట్ల ఆసక్తి తగ్గుతున్న యువతతో సాగు చేయించేందుకు కంపెనీలు ఆధునిక పరికరాలను రూపొందిస్తున్నాయన్నారు. పది మంది చేయాల్సిన పనిని ఒక యంత్రం గంటలో చేసే విధంగా రూపొందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఏనుమాముల సీఐ పులి రమేష్, గ్రేడ్-2 కార్యదర్శి రామోజు రాము, మార్కెట్ అధికారులు, చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

బంజారా బాషను 8వ షెడ్యూల్‌లో చేర్చాలి

- సంత్ సేవాలాల్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పె ఏర్పాటు చేయాలి
- మాజీ ఎంపీ ప్రొఫెసర్ సీతారాం నాయక్ డిమాండ్



మాట్లాడుతున్న ప్రొఫెసర్ సీతారాం నాయక్

హనుమకొండ, జులై 31, (ఆంధ్రజ్యోతి): బంజారా లంబాడీల భాషను రాజ్యంగంలోని 8వ షెడ్యూల్‌లో చేర్చాలని మాజీ ఎంపీ ప్రొఫెసర్ సీతారాం నాయక్ డిమాండ్ చేశారు. బుధవారం ప్రశాంత్ నగర్‌లోని తన నివాస గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశంలో 12కోట్ల మంది బంజారాలు మాట్లాడే భాషకు తగిన గుర్తింపు లేదని విచారం వ్యక్తం చేశారు. భాషకు లిపి లేకబంజారాలు చరిత్రలో వెనుబడి పోయారని, వారి చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలు గ్రంథస్థం కాలేక క్రమంగా కనుమరగయ్యే పరిస్థితి ఏర్పడుతోందన్నారు. బంజారాల భాషకు లిపి లేకపోవడం వల్లనే బంజారాల విశిష్ఠత ప్రపంచానికి తెలియకుండా పోయిందని విచారం వ్యక్తం చేశారు. మిగతా ప్రజల్లాగా కాకుండా బంజారాలు ఎక్కడ ఉన్నా ఒకే భాషను ఒకే రీతిన మాట్లాడుతారన్నారు. తక్కువ జనాభా వున్న ఇతర ప్రజల భాషకు తగిన గుర్తింపు ఉండీ.. బంజారా భాషకు లేకపోవడం దారుణం అన్నారు. ఇప్పటికైనా బంజారాల భాషను రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో చేర్చడం ద్వారా తగిన గుర్తింపు ఇవ్వాలని ఆయన కోరారు. బంజార లంబాడీల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన తీజ్ పండుగ ప్రాముఖ్యత కోల్పోయే పరిస్థితి ఉందని ప్రొఫెసర్ సీతారాం విచారం వ్యక్తం చేశారు. ఆర్థికభారం, అవగాహనలోపంతో తీజ్ పండుగ జరుపుకోలేని తండాలు ఎన్నో ఉన్నాయన్నారు. బంజారాల ఏకైన తీజ్ పండుగను కాంగ్రెస్ ప్రభుత్వమైనా గుర్తించి, తగిన ప్రాధాన్యత ఇచ్చి కాపాడాలని కోరారు.

తీజ్‌ను ట్యాంక్ బండ్‌లో నిమజ్జనానికి ప్రభుత్వం అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. బంజరాల సంస్కృతి, సంప్రదాయాలను కాపాడాలని గత ప్రభుత్వంలో తాను మాట్లాడినందుకు రాజకీయంగా తనను భ్రష్టుపట్టించారని, గిరిజన హక్కుల గురించి ప్రశ్నించినందుకు తొక్కిపెట్టారన్నారు. బంజారాల ఆరాధ్యదైవమైన సంత్‌సేవాలాల్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

అంతేకాకుండా సంత్ సేవాలాల్ జయంతి వేడుకలను దేశవ్యాప్తంగా నిర్వహించాలన్నారు. తీజ్ నిమజ్జనం, భాషను 8వ షెడ్యూల్‌లో ఉంచడం, సంత్‌సేవాల్ విగ్రహం ట్యాంక్ బండ్‌పై పెట్టడపై అసెంబ్లీలో ఏకవ్యాక్త తీర్మానం చేయాలని సీతారాం నాయక్ డిమాండ్ చేశారు.

రాణాలో పరిశుభ్రతకు శ్రీకారం



పోలీస్‌స్టేషన్‌లోని పరిశుభ్రత పనులను పర్యవేక్షిస్తున్న సీఐ హథిరామ్

మరిపెడ, జూలై 31 : మరిపెడ పోలీస్‌స్టేషన్ పరిశుభ్రత పనులు వేగంగా జరుగుతున్నాయి. బుధవారం జేసీబీ, క్రేన్‌తో ఏళ్ల తరబడి పడావుపడ్డ వాహనాలను పక్కకు జరిపి, స్టేషన్ ప్రాంగణాన్ని పరిశుభ్రంగా చేశారు. సీఐ హథిరామ్, ఎస్సైలు తహెర్‌బాబా, సీరోల్ ఎస్సై విజయ్‌రామ్‌కుమార్ పనులను దగ్గరుండి పర్యవేక్షించారు. ఇటీవల జిల్లా ఎస్పీ ఆదేశానుసారంతో జిల్లాలోని వివిధ పోలీస్‌స్టేషన్ల పరిధికి చెందిన రోడ్లపై ఏర్పడిన గుంతలను పూడ్చివేసే కార్యక్రమాన్ని చేపట్టగా మరోవైపు అభాగ్యులను అక్కున చేర్చుకుంటున్నారు. ఈ క్రమంలో పోలీస్‌స్టేషన్‌ను పరిశుభ్రంగా ఉంచే కార్యక్రమానికి మరిపెడ పోలీసులు శ్రీకారం చుట్టారు.

ముస్మిలో సీఐ బాబురావు పర్యటన

● కొత్తగూడ : కొత్తగూడ మండలం ముస్మి గ్రామంలో సీఐ బాబురావు పర్యటించారు. గ్రామస్తులతో సీఐ బాబురావు మాట్లాడారు. అపరిచిత వ్యక్తులు గ్రామంలోకి వస్తే సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో కొత్తగూడ, గంగారం ఎస్సైలు కుశకుమార్, రవికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

‘విద్యార్థినులకు చట్టాలపై అవగాహన అవసరం’

గూడూరు, జూలై31 : విద్యార్థినులు మహిళ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సీఐ బాబురావు అన్నారు. గూడూరు శివారుచంద్రుగూడెం గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో షీటీమ్, నూతన చట్టాలు, బాల్య వివాహాలు, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. సైబర్‌క్రైం సీఐ వెంకటేశ్వర్లు, షీటీమ్ ఎస్సై సునంద, హెచ్‌ఎం సాయిబాబా, సిబ్బంది రమేష్, సాహిత్య, కళాబృందం సభ్యులు రాజు, తిరుపతి, పోలీస్ సిబ్బంది బిచ్యా, అమ్మ, మహేష్ పాల్గొన్నారు.

అమరుల ఆశయ సాధనకు పోరాడాలి

● సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు నాగయ్య



లక్ష్మి సంతాప సభలో మాట్లాడుతున్న నాగయ్య

కురవి, జూలై 31 : సమసమాజ స్థాపన కోసం పోరాడుతూ ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో మృతి చెందిన సీపీఎంనాయకురాలు చల్లగొల్ల లక్ష్మి ఆశయ సాధనకు కార్యకర్తలు పోరాడాలని ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు జి.నాగయ్య పిలుపునిచ్చారు. నేరడలో లక్ష్మి సంతాపసభ జంగం ఉప్పలయ్య అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల కష్టాలు ఉన్నంత కాలం కమ్యూనిస్టు పార్టీ బతికే ఉంటుందన్నారు. రాష్ట్ర కమిటీ నాయకులు సూడి కృష్ణారెడ్డి, ఎం.చుక్కయ్య, టి.స్కైలాబ్‌బాబు, జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, చల్లగొల్ల మల్లయ్య, అల్వాల వీరయ్య ఆకుల రాజు, నున్న రాజ్యలక్ష్మి, కవిత, ప్రమీల, అశోక్, గునిగంటి మోహన్, కుర్ర మహేష్, జక్కుల మల్లయ్య, దుస్స వెంకన్న పాల్గొన్నారు.

91.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు

మహబూబాబాద్ అగ్రికల్చర్, జూలై31 : జిల్లాలో మంగళవారం రాత్రి నుంచి బుధవారం ఉదయం 8.30 గంటల వరకు 91.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. గార్లలో 2.8, డోర్నకల్‌లో 5.2, కేసముద్రంలో 0.4, నెల్లికుదురులో 20.4, నర్సింహులపేటలో 8.6, చిన్నగూడూరులో 3.6, దంతాలపల్లిలో 23.2, తొర్రూరులో 17.4, పెద్దవంగరలో 9.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. జిల్లా వ్యాప్తంగా 91.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా, సగటున 5.7 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

బీజేవైఎం పట్టణాధ్యక్షుడిగా రివేష్



మహబూబాబాద్ రూరల్, జూలై 31 : భారతీయ జనతా పార్టీ అనుబంధ బీజేవైఎం మానుకోట పట్టణ నూతన అధ్యక్షుడిగా మోరపాక రివేష్‌ను నియమించినట్లు బీజేపీ పట్టణాధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ బుధవారం తెలిపారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన రివేష్ గతంలో భజరంగదల్‌తో పాటు పలు అనుబంధ సంఘాల్లో పనిచేశారని చెప్పారు. ఆయన సేవలను గుర్తించి రివేష్‌కు బీజేవైఎం పట్టణాధ్యక్షుడిగా అవకాశం కల్పించినట్లు శ్రీనివాస్ తెలిపారు.

విద్యార్థులు నూతన చట్టాలపై అవగాహన ఉండాలి

● ఎస్పీ సుధీర్‌రామ్‌నాథ్ కేకన్



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న సుధీర్‌రామ్‌నాథ్ కేకన్

కురవి, జూలై 31 : దేశ భవిష్యత్ విద్యార్థులపైనే ఆధారపడి ఉందని, విద్యార్థులు దేశచట్టాలు, సామాజిక అంశాలపై పూర్తిస్థాయి అవగాహన పెంచుకోవాలని ఎస్పీ సుధీర్‌రామ్‌నాథ్‌కేకన్ అన్నారు. కురవి ఏకలవ్య గురుకులంలో విద్యార్థులకు నూతన చట్టాలు, సైబర్‌క్రైం, మూఢనమ్మకాలు, బాల్యవివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ యంత్రాంగం ఆపదలో ఉన్న అందరికి అందుబాటులో ఉంటుందన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్నా, పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. నూతన చట్టాలు, షీటీమ్ గురించి వివరిస్తూ విద్యార్థులందరూ న్యూ క్రిమినల్ లా అండ్ సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగిఉండాలన్నారు. అపరిచిత వ్యక్తులతో ఫోన్‌కాల్స్ కానీ, వాట్సాప్ చాటింగ్ కానీ చేయొద్దని సూచించారు. ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు వెంటనే 1930 టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేయాలన్నారు. మహిళలు ఆపద సమయంలో డయల్ 100కు ఫోన్ చేయాలన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ విద్యార్థుల గోల్స్‌ను అడిగి తెలుసుకున్నారు. చిన్న పిల్లలకు గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్ మీద అవగాహన కల్పించారు. సోషల్ మీడియాలో ఇబ్బందులకు గురవుతే షీటీమ్ కానీ, పోలీసులను కానీ సంప్రదించాలని తెలియజేశారు. వ్యక్తిగత ఫొటోలను ఇతరులకు షేర్ చేయొద్దని ఆ ఫొటోలను అడ్డు పెట్టుకుని బ్లాక్‌మెయిల్ చేసేప్రమాదముందన్నారు. బాలికలు ఎటువంటి ఇబ్బందులకు గురైన షీటీమ్ నెంబర్ 8712656935నెంబర్‌కు తెలియజేయాలన్నారు. డీఎస్పీ తిరుపతిరావు, రూరల్ సీఐ సర్వయ్య, ఎస్సై గోపి, ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ జ్యోతి పాల్గొన్నారు.

‘ఎస్సీ సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలి’

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, జూలై 31 : షెడ్యూల్ కులాల (ఎస్సీ) హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కలెక్టర్ కార్యాలయం ఎదుట బుధవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ఎస్సీ హాస్టళ్లకు స్వంత భవనాలు లేకపోవడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. కొన్ని భవనాలు శిథిలావస్థకు చేరుకోవడంతో ఏ ప్రమాదం పొంచి ఉందో అని భయభ్రాంతులకు గురవుతున్నారని తెలిపారు. హాస్టళ్లలో వార్డెన్లు సమయపాలన పాటించక అందుబాటులో ఉండటంలేరని ఆరోపించారు. సంక్షేమ హాస్టళ్లలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలన్నారు. అనంతరం బీసీ సంక్షేమశాఖ అధికారి నరసింహస్వామి, ఎస్సీ వెల్ఫేర్ సూపరిండెంట్ పూర్ణకు వినతి పత్రాలను అందజేశారు. జ్యోతిబసు, రాకేష్, వీరేందర్, సంజయ్ పాల్గొన్నారు.

రోడ్డు కోసం నాటువేసి నిరసన



వరినాటు వేస్తూ నిరసన తెలుపుతున్న మహిళావార్డు కౌన్సిలర్ మార్నేని శ్రీదేవి, కాలనీ వాసులు

మహబూబాబాద్ టౌన్, జూలై 31 : మునిసిపల్ 23వ వార్డు పరిధిలోని ఎన్జీవోస్ కాలనీ బురద రోడ్డు పై స్థానిక బీఆర్ఎస్ మహిళా వార్డు కౌన్సిలర్ మార్నేని శ్రీదేవిరఘు బుధవారం కాలనీ వాసులతో కలిసి వరినాట్లు వేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూతన వార్డు పరిధిలోని ఎన్జీవోస్, మిర్తీ, శ్రీరాంభద్రన్న, జర్నలిస్టు కాలనీల రోడ్లన్ని బురదమయంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లన్ని బురదమయం కావడంతో పాఠశాలలకు వెళ్లే చిన్నారుల నుంచి మొదలుకుని పెద్దల వరకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. మునిసిపల్ సర్వసభ్యసమావేశంలో అనేకసార్లు వార్డు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లినప్పటికి ఎలాంటి స్పందన లేదని చెప్పారు. బురదమయమైన రోడ్ల మరమ్మత్తుల కోసం తక్షణమే రూ.5 లక్షల నిధులను కేటాయించాలని కోరారు. కుమ్మరికుంట్ల సత్యనారాయణ, వేల్పుల నాగలక్ష్మి, జర్పుల బాలు, సలీమా, శ్రీలత, అనిత, జ్యోతి, శంకర్ పాల్గొన్నారు.

‘జాతీయస్థాయి పోటీల్లో రాణించాలి’

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, జూలై31 : మహారాష్ట్రంలో ఈనెలలో జరిగే జాతీయస్థాయి తైక్వాండో పోటీల్లో రాణించి జిల్లాకు పేరు తీసుకురావాలని ప్రధానోపాధ్యాయుడు ఆరుద్ర వెంకటేశ్వర్లు అన్నారు. మహబూబాబాద్‌లోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో బుధవారం జాతీయస్థాయి తైక్వాండో పోటీల్లో ప్రథమస్థానంలో నిలిచి బంగారు పతకం సాధించిన విద్యార్థిని వెన్నెలను అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 27, 28 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి తైక్వాండో 59 కేజీల విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకం సాధించిందన్నారు. ఫిజికల్ డైరెక్టర్ పద్మావతి ప్రోత్సాహంతో వెన్నెల ప్రోటీల్లో రాణించిందని తెలిపారు. ఇటీవల జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఎన్జీసీ వర్క్‌షాపులో ఎల్ఈడీ బల్బులు తయారు చేసిన విద్యార్థులు సుదీక్ష, శివరంజని, గౌతమిలకు సర్టిఫికెట్లను అందజేశారు. ఉపాధ్యాయ బృందం గిరిజ, శ్రీవాణి, పద్మావతి, వసంత, విజయలక్ష్మి, రంజాన్ అలీ, రజియా, శ్వేత, సునిత, సంధ్యారాణి, వీణ, విజయకుమార్ పాల్గొన్నారు.

చలో ఢిల్లీని సక్సెస్ చేయాలి

● ఎమ్మార్పీఎస్‌టీఎస్ నేత ఎల్లయ్యమాదిగ

గూడూరు : ఆగస్టు 9న జరిగే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్‌టీఎస్ దండోరా జాతీయ కార్యదర్శి కొండ్ర ఎల్లయ్యమాదిగ పిలుపునిచ్చారు. గూడూరులో బుధవారం ఆ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం బోడ సూరయ్య అధ్యక్షతన నిర్వహించారు. నాయకులు బోడ ఎల్లయ్య, చప్పట్ల రాము, సారయ్య, చంద్రయ్య, వెంకన్న, సాయిరాం, రంజిత్ పాల్గొన్నారు.

100కు డయల్ చేయాలి : సీఐ

కేసముద్రం, జూలై 31 : సాంకేతికత పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థి దశలోనే సైబర్ నేరాల బారిన పడకుండా వాటిపట్ల అవగాహన ఉండాలని ఎస్ఐ మురళీధర్‌రాజ్ సూచించారు. కేసముద్రం విలేజి జడ్పీహైస్కూల్లో బుధవారం జిల్లా ఎస్పీ సుధీర్‌రాంనాథ్ కేకన్ ఆదేశాలతో విద్యార్థులకు స్థానిక పోలీసులు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ నిబంధనలు, సైబర్ మోసాలు, షీటీంలు, గుడుంబ, గంజాయి నివారణ, సీసీకెమెరాల ఆవశ్యకత అంశాలపై విద్యార్థులకు ఎస్ఐ వివరించారు. సైబర్ నేరాలు చోటు చేసుకుంటే 1930కి, ఆపద సమయంలో 100కు డయల్ చేయాలని సూచించారు. ఇన్‌చార్జ్ హెచ్‌ఎం లింగమూర్తి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, సుధాకర్, రోజారాణి, శిరీష, పద్మ, పీసీలు అలీం, మహేందర్, డబ్ల్యూపీసీ అరుణ పాల్గొన్నారు.

జిల్లా పరీక్షల నిర్వహణ నూతన కమిటీ ఎన్నిక

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, జూలై 31 : జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ (డీసీఈబీ)ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కేంద్రంలో బుధవారం జిల్లావిద్యాశాఖాధికారి రామారావు అధ్యక్షతన ఎంఈవోలు రాము, పూల్‌చంద్, శ్రీదేవి, ఏసీజీ శ్రీరాములు, పీజీహెచ్‌ఎంల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఇస్లావత్ లచ్చిరాంనాయక్, పీజీహెచ్‌ఎం బానోత్ శంకర్‌నాయక్, సూపరిండెంట్ ఉమామహేశ్వర్‌ల నేతృత్వంలో జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ కార్యదర్శిగా వాంకుబోతు బాలాజీ, అసిస్టెంట్ సెక్రటరీగా సమ్మెట సతీష్‌తో పాటు ప్రైవేటు పాఠశాలల ప్రిన్సిపాల్‌లు, కేజీబీవీ ప్రత్యేకాధికారులను సభ్యులుగా ఎన్నుకున్నారు. వీరు మూడు సంవత్సరాలు పదవిలో కొనసాగుతారు. తమ ఎన్నికకు సహకరించిన డీఈవో రామారావు, జిల్లా పీజీహెచ్‌ఎంల అసోసియేషన్ అధ్యక్షుడు లచ్చిరాంనాయక్‌లకు నూతన కమిటీ బాధ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

కార్మికుల పెండింగ్ వేతనాలు ఇవ్వాలి

● ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్

మహబూబాబాద్ టౌన్, జూలై 31 : మునిసిపాలిటీల్లో పని చేస్తున్న కార్మికుల పెండింగ్ వేతనాలను తక్షణమే ఇవ్వాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రేషపల్లి నవీన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మహబూబాబాద్ మునిసిపల్ కార్యాలయంలో కమిషనర్ రవీందర్‌కు బుధవారం వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ మునిసిపల్ కార్మికులకు తగ మూడునెలలుగా వేతనాలు రాక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనం నెలకు రూ.26 వేలు అందించాలన్నారు. ప్రమాదవశాత్తు మరణిస్తే రూ. 20 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలన్నారు. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు శ్రావణ్, పుచ్చకాయల రమణ, వెంపటి రాములు, మంద ఆదాం, దాసరి రాంమూర్తి, రాము పాల్గొన్నారు.

బ్యాంకులకు పోటెత్తిన రైతులు

డోర్నకల్,జూలై 31 : రైతు రుణమాఫీలో భాగంగా రూ.లక్ష నుంచి లక్షన్నర వరకు రుణాలను రెండోవిడతలో భాగంగా మాఫీ చేస్తున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం ప్రకటించారు. ఈ నేపథ్యంలో రైతులు బుధవారం డోర్నకల్ మునిసిపల్ కేంద్రంలోని యూనియన్ బ్యాంక్, స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాకతీయ గ్రామీణ వికాస బ్యాంకులకు రైతులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. రుణమాఫీలో భాగంగా తాము తీసుకున్న రుణాల గురించి బ్యాంకు అధికారులను అడిగి తెలుసుకున్నారు. కొత్తగా రుణాలు ఇస్తారా అన్ని బ్యాంకు అధికారుల నుంచి వివరాలను తెలసుకున్నారు. దీంతో డోర్నకల్ పట్టణంలోని అన్ని బ్యాంకుల వద్ద రైతుల సందడి కన్పించింది.

పీడీఎస్‌యూ నాయకుల అరెస్టు

కురవి, జూలై 31 : చలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళ్తున్న పీడీఎస్‌యూ జిల్లా నాయకులు బానోత్ దేవేందర్, లోకేష్‌ను పోలీసులు బుధవారం అదుపులోకి తీసుకున్నారు. చలో అసెంబ్లీకి విద్యార్థి నాయకులు వెళ్లే అవకాశం ఉన్నందున ముందస్తుగా అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ఉందని, అర్ధరాత్రి అరెస్టు చేయడం దారుణమన్నారు.

విద్యుత్‌శాఖ ‘పొలం బాట’

కురవి, జూలై 31 : రైతులందరూ విద్యుత్ మీటర్లకు కెపాసిటర్లు బిగించుకోవాలని విద్యుత్ శాఖ డీఈ విజయ్‌కుమార్ అన్నారు. పెద్దతండాలో విద్యుత్‌శాఖ అధికారులు బుధవారం పొలం బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా డీఈ విజయ్‌కుమార్ మాట్లాడుతూ.. రైతులు సొంతంగా విద్యుత్ పనులు చేయకూడదని, ఏదైనా సమస్య వచ్చినప్పుడు విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ శారద పాల్గొన్నారు.

గుండం గుడి అభివృద్ధికి విరాళం

కొత్తగూడ, జూలై 31 : మండలంలోని గుండం రాజరాజేశ్వరాలయం అభివృద్ధికి నర్సంపేటలోని డఫోడిల్స్ పాఠశాల చైర్మన్ చింతల నరేందర్ రూ. 22వేలు విరాళం అందజేశారు. విరాళంను ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈసందర్భంగా చింతల నరేందర్ మాట్లాడుతూ ఊరికి బడి ఎంత అవసరమో గుడి అంతే అవసరమని పేర్కొన్నారు. గ్రామంలో గుడి ఉంటే శాంతి వాతావరణం ఉంటుందన్నారు. ఆలయకమిటీ సభ్యులు దానం నారాయణ, గట్టి రమేష్, కంది అనిల్‌రెడ్డి, దండు ప్రవీణ్, భూక్య సురేష్, బానోత్ రవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

‘సమీకృత రెసిడెన్షియల్‌ను ఏర్పాటు చేయాలి’



ఎమ్మెల్యే రాంచంద్రునాయక్‌కు వినతిపత్రం అందజేస్తున్న నల్లు సుధాకర్‌రెడ్డి

కురవి, జూలై 31 : అయ్యగారిపల్లిలో సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రాంచంద్రునాయక్‌కు సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గానికి ఒకటిచొప్పున సమీకృత రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందని, కురవి మండలం అయ్యగారిపల్లిలో 30 ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నందున సమీకృత రెసిడెన్షియల్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. ఎస్సారెస్పీ జలాలు విడుదల చేసి చెరువులు, కుంటలు నింపాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు.

పీఏసీఎస్‌లో ప్రైవేట్ వ్యక్తుల హల్‌చల్

మరిపెడ, జూలై 31: మరిపెడ పీఏసీఎస్‌లో ప్రైవేట్ వ్యక్తులు హల్‌చల్ చేస్తున్నారని పీఏసీఎస్ వైస్‌చైర్మన్ గండి మహేశ్ బుధవారం ఆరోపించారు. ఆయన మాట్లాడుతూ రైతులకు కొత్త రుణాలు మంజూరు కాగానే వారి నుంచి ఆ ప్రైవేట్ వ్యక్తులు డబ్బుల వసూళ్లకు పాల్పడుతున్నారన్నారు. ప్రైవేట్ వ్యక్తులపై అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనిపై పీఏసీఎస్ సీఈవో నరేశ్‌ను వివరణ కోరగా అవి తప్పుడు ఆరోపణలని ఆయన కొట్టిపారేశారు.

నిరుపేదలకు వరం సీఎంఆర్ఎఫ్



లబ్ధిదారులకు చెక్కు పంపిణీ చేస్తున్న రంజిత్‌రెడ్డి

చిన్నగూడూరు, జూలై31 : నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ వరమని మండల కాంగ్రెస్ నాయకులు రంజిత్‌రెడ్డి అన్నారు. బుధవారం ఉగ్గంపల్లికి చెందిన జక్కుల లచ్చమ్మ, కొంపెల్లి రవి, ధర్మసోత్ మాణిక్యలకు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను ఆయన అందజేశారు. చిన్నగూడూరుకు చెందిన జంపాల రామనరసింహ, గాడిపెల్లి నిర్మలకు సుధాగాని నాగేష్ సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఉగ్గంపల్లి ఇందిరమ్మ కమిటీ అధ్యక్షుడు వెంకట్య, ఉపాధ్యక్షుడు బర్తాపురం యాకన్న, గ్రామశాఖ ఉపాధ్యక్షుడు మేగ్యా, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రమేష్, పట్లకిరణ్, శ్రావణ్, మల్లయ్య, జహింగిర్, రమేష్, శ్రీనివాస్, వీరాచారి పాల్గొన్నారు.

హామీలను నెరవేర్చుతుంది

మరిపెడ రూరల్, జూలై 31 : కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చుతుందని మండల యూత్ నాయకుడు ఉర్లుగొండ మనోజ్ అన్నారు. బుధవారం ఎల్లంపేటలో కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడిగా నామినేషన్ వేసిన అనంతరం ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు ప్రధాన హామీలను ప్రజలకు నెరవేర్చి శభాష్ అనిపించుకుందన్నారు. గత ప్రభుత్వంలో అవినీతి అక్రమాలు జరిగాయన్నారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ అనేక అవహేళనలను ఎదుర్కొని నిలబడి ఎమ్మెల్యే జాటోతు రామచంద్రునాయక్‌ను అఖండ మోజార్టీతో గెలిపించామన్నారు. అధిష్ఠానం అవకాశం కల్పిస్తే మండల యూత్ అధ్యక్షుడిగా మరెన్నో సేవలను ప్రజలకు అందిస్తానన్నారు.

తహసీల్దార్ ఎదుట బైండోవర్

నర్సింహులపేట, జూలై 31 : మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఏడుగురు గుడుంబా విక్రయదారులను బుధవారం తహసీల్దార్ నాగరాజు ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్సై జి.సతీష్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం. జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు మండలంలోని వివిధ గ్రామాల్లో నాటుసారా తయారు చేస్తూ విక్రయాలు చేస్తున్న 17 మందిపై కేసు నమోదు చేసి ఈనెల 30న 10 మంది, 31న ఏడుగురిని తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు తెలిపారు. గుడుంబా తయారు చేసినా, విక్రయించినా పీడీ యాక్టుకు వెనుకాడబోమని హెచ్చరించారు.

పీహెచ్‌సీల్లో రేబిస్ వ్యాక్సిన్

మరిపెడ రూరల్, జూలై 31: అన్నీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో కుక్క కాటుకు రేబిస్ వ్యాక్సిన్ ఉంటుందని డిస్ట్రిక్ట్ ఇమ్యూనైజేషన్ ఆఫీసర్ డాక్టర్ సారంగం అన్నారు. బుధవారం మండలంలోని ఎడ్జర్లలో ఇటీవల కుక్క కాటుతో మృతి చెందిన వ్యక్తి కుటుంబాన్ని ఆయన పరామర్శించి, అనంతరం ఆయన మాట్లాడారు. గ్రామాలలో వీధి కుక్కలు ఉన్నట్లయితే ఆ గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారికి తెలపాలన్నారు. 0-5 సంవత్సరాలలోపు పిల్లలందరికీ వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని కోరారు. డాక్టర్ శ్రావణ్‌కుమార్, సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డబోయిన శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, హెచ్‌ఈవోలు, వైద్యాధికారులు, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

వీఆర్ఏల ధర్నా

తొర్రూరు, జూలై 31 : వాటాదారుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం పట్టణ కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట వీఆర్ఏలు ధర్నా నిర్వహించి అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ నర్సయ్యకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పురాతన కాలంగా గ్రామంలో వీఆర్ఏలు సమాన వాటాదారులుగా కొనసాగుతున్నారన్నారు. గత సంవత్సరం ఆర్డీవో, తహసీల్దార్‌లు వీఆర్ఏలకు నోటీస్‌లు పంపించి వాటాదారులతో సంతకం చేయమని అడడగా మాకు ఉద్యోగమే దిక్కని జీవనాధారం లేదని కోరడంతో మీ ఉద్యోగం ఎక్కడికి పోదు బాధ్యత మాదే అని వారు హామీ ఇచ్చారన్నారు. కానీ, ఇప్పుడు ఉద్యోగం గురించి ఆర్డీవో, తహసీల్దార్‌ను అడిగితే మాకు సంబంధం లేదని దాటవేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దయచేసి మాకు రావాల్సిన వాటా, జీతం డబ్బులు ఉద్యోగం ఇప్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు ఎస్.కె. షరీఫ్, రామచంద్రు, సంతోష్, రవీందర్, సాయి, హుస్సేన్, జానీ. మోహినుద్దీన్, ఖాసీం పాల్గొన్నారు.

పురుగుల మందుతో ఆందోళన



తహసీల్దార్ ఆఫీస్ ఎదుట పురుగుల మందుతో ఆందోళన చేస్తున్న బాధిత రైతు కుటుంబసభ్యులు

పెద్దవంగర, జూలై 31 : రెవెన్యూ అధికారులు తమ సమస్యలు పరిష్కరించడంలేదని తహసీల్దార్ కార్యాలయంలో మహిళ పురుగుల మందుతో ఆందోళన చేపట్టిన ఘటన పెద్దవంగరలో బుధవారం చోటు చేసుకుంది.బాధితులు తెలిపిన వివరాల ప్రకారం. పోచారం గ్రామానికి కాలేరు సోమయ్య- అండామ్మ దంపతులకు పోచారం రెవెన్యూ పరిధిలో లోని సర్వే నెంబర్ 98/1 ఉండబడిన 3.02 భూమిని 2023లో అదే గ్రామానికి ఓ వ్యక్తి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని ఆరోపించారు.

మరల అదే భూమిని వేరే వ్యక్తులకు విక్రయించి తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం రిజిస్ట్రేషన్ చేస్తుండగా బాధిత రైతులు అడ్డుకుని పురుగుల మందుతో ఆందోళన చేపట్టారు. దీంతో తహసీల్దార్ పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు బాధిత రైతులకు నచ్చజెప్పి అక్కడి నుంచి పంపించారు. ఈ విషయమై తహసీల్దార్ మహేందర్‌ను వివరణ కోరగా గతంలో రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ ప్రకారం అప్పటి తహసీల్దార్ మ్యూటేషన్ చేసి రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రిజిస్ట్రేషన్ చేస్తున్నట్లు ఆయన వివరించారు

ఉపాధ్యాయుల సేవలు అభినందనీయం

● జడ్పీటీసీ శ్రీనివాస్, ఎంఈవో రాము

తొర్రూరు, జూలై 31 : సమాజ అభివృద్ధిలో ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివని జడ్పీటీసీ మంగళపెల్లి శ్రీనివాస్, ఎంఈవో రాము అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ నగర్ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం రాజసుకన్య ఉద్యోగ విరమణ సమావేశానికి వారు హాజరై మాట్లాడారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైందన్నారు. ఉపాధ్యాయుల వల్లనే సమాజం సన్మార్గంలో నడుస్తుందని వారు తెలిపారు. రాజసుకన్య అంకిత భావంతో పనిచేసే ఉపాధ్యాయురాలని కొనియాడారు. రాజసుకన్య దంపతులను శాలువా, మెమెంటోలతో ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయులు సునిత, సంధ్యారాణి, ఉపేందర్‌రెడ్డి, కొలుపుల శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్ ఉన్నారు.

లక్ష్యసాధనకు కృషి చేయాలి

● ఆర్టీసీ డిప్యూటీ ఆర్‌ఎం మాధవరావు



సమావేశంలో మాట్లాడుతున్న మాధవరావు

తొర్రూరు, జూలై 31 : ఆర్టీసీ సంస్థలో పనిచేస్తున్న సిబ్బంది సంస్థ అభివృద్ధి కోసం కృషిచేయాలని వరంగల్ ఆర్టీసీ రీజినల్ డిప్యూటీ ఆర్‌ఎం మాధవరావు అన్నారు. బుధవారం తొర్రూరు డిపో ఆవరణంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సిబ్బంది సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. జూలై మాసంలో తొర్రూరు డిపోలో పనిచేస్తూ ప్రతిభ కనబర్చిన వారిని అభినందించారు. కేఎంపీఎల్ కలెక్షన్లు, మహాలక్ష్మి పథకం ద్వారా అదనపు ఆదాయం సాధించేందుకు కృషి చేయాలన్నారు. డిపోలో పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులను ఈ సందర్భంగా ఆయన సన్మానించారు. డీఎం పద్మావతి, యంయఫ్.విజయ్‌కుమార్, యస్‌టీఐ. రజిత, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మల్లయ్య సూపర్‌వైజర్లు, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

‘సీఎం కృతజ్ఞత సభను విజయవంతం చేయాలి’

నర్సింహులపేట, జులై 31 : హైదరాబాద్ ఎల్‌బీ స్టేడియంలో ఆగస్టు 2న నిర్వహించే ముఖ్యమంత్రి కృతజ్ఞత సభకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పీఆర్‌టీయూ మండల ప్రధాన కార్యదర్శి కొండా సంజీవ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దశాబ్ద కాలం నుంచి ఆశతో ఎదురుచూసిన ఉపాధ్యాయులందరికీ ప్రమోషన్ కల్పించిన సీఎం రేవంత్‌రెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆగస్టు 2న జరుగబోయే కృతజ్ఞత సభకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కె.శ్రీనివాస్‌రెడ్డి, పి.సీనయ్య, జి.ఉపేందర్, జయపాల్, సీఆర్పీ వీరన్న పాల్గొన్నారు.

కురవి ఎంపీవోగా గౌస్

కురవి, జూలై 31 : మండలం పంచాయతీ అధికారిగా ఎండి.గౌస్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. గౌస్ తొర్రూరు నుంచి కురవికి బదిలీ అయ్యారు. కురవిలో పనిచేస్తున్న ఎంపీవో విజయలక్ష్మి గార్లకు బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో గౌస్ బాధ్యతలు చేపట్టారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి

● సీఈజీ నరేష్

పెద్దవంగర, జూలై 31 : గ్రామాల్లో నెలకొన్న విద్యుత్ సమస్యలను సత్వరమే పరిష్కంచడం జరుగుతుందని సీఈజీ నరేష్ అన్నారు. టీఎస్ఎన్పీడీసీఎల్ సీఎండీ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో విద్యుత్ అధికారులతో కలిసి బుధవారం ఆయన పొలంబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా నరేష్ మాట్లాడుతూ గ్రామాలకు అవసరమైన స్తంభాలు, విద్యుత్ వైర్లును, ట్రాన్స్‌ఫార్మర్‌లును అందించడం జరుగుతుందన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ సిబ్బందిని ఆయన కోరారు. విద్యుత్ వాడకంలో పజలు పొదుపును పాటించి విద్యుత్ వనరులను భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. విద్యుత్ సరఫరాలో ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా విద్యుత్ శాఖ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.డీఈ మధుసూదన్, ఏడీఈ చలపతిరావు, ఏఈ రమేష్, జెఎల్‌ఎంలు పాల్గొన్నారు.